ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ - సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
NALGONDA - SURYAPET
yADADRI BHUVANAGIRI
బుధవారం, 06 నవంబర్ 2024



## 8న యాదాద్రి జిల్లా పర్యటన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**ముఖ్యమంత్రి పర్యటనపై కలెక్టర్ సమీక్షం**

యాదాద్రి భువనగిరి నవంబర్ 05(ప్రజా జ్యోతి)
ఈ నెల 8 న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు రావు ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.పోలీస్ , రెవెన్యూ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, అర్ అండ్ బి , ట్రాన్స్ పోర్ట్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, పంచాయితీ, ఎక్సైజ్ , మత్స్య శాఖ, వైద్య శాఖ, మిషన్ భగీరథ, ట్రాన్స్ కో , డిపిఆర్ఓ,సివిల్ సప్లై , వ్యవసాయ శాఖ, ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. భద్రత ఏర్పాట్లు,

మిగతా 2లో..



## సమగ్ర కుటుంబ సర్వేకు సర్వం సిద్ధం

**3964 ఎన్యుమరేషన్ బ్లాకులు, 3483 మంది ఎన్యుమరేటర్లు**
**386 మంది సూపర్వైజర్లు**
**సర్వేకు ప్రజలు సహకరించాలి**
**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల కుటుంబాల వివరాల సేకరణకు



గాను ఎన్యుమరేటర్లను, సూపర్వైజర్లను నియమించడమే కాకుండా వారికి శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేశామని ఆమె వెల్లడించారు. జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే కు 3964 ఎన్యుమరేషన్ బ్లాకులు ఏర్పాటు చేయడం

మిగతా 2లో..

## ఎస్ఐకి బెస్ట్ ఫర్ఫార్మెన్స్ అవార్డు

3 లో





# లబ్దిదారులకు సన్నా బియ్యం

**2.80 కోట్ల మంది కార్డుదారులకు సన్న బియ్యం ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం**

- నూతన పాలసీకి మిల్లర్ల సహకారం అవసరం
- రాబోయే రోజుల్లో మిల్లింగ్ ఇండస్ట్రీ బలపడాల్సిన అవసరం ఉంది
- పెండింగ్ బకాయిలను త్వరలోనే చెల్లిస్తాం
- ఎప్పుడు బకాయిలు చెల్లిస్తే అప్పుడు బ్యాంకు గ్యారంటీ విడుదల
- పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీ, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్. చౌహాన్

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
కష్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్), ధాన్యం సేకరణలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీకి మిల్లర్ల సహకారం అవసరమని రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీ, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్. చౌహాన్ పేర్కొన్నారు. మంగళవారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రాబోయే రోజుల్లో మిల్లింగ్ ఇండస్ట్రీ బలపడాల్సిన అవసరం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త విధానం వల్ల ఇటు రైతులు,అటు ప్రజలు, మిల్లర్లు అందరూ సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ వానాకాలం సేకరించే ధాన్యం విషయంలో అనేక మార్పులు తీసుకొచ్చిందని, సన్నధాన్యానికి రైతులకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, మిల్లింగ్ చార్జీలను

మిగతా 3లో..

# దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు

- అనుమానం లేకుండా ధాన్యాన్ని తీసుకురావాలి
- రాష్ట్రవ్యాప్తంగా 143 మెట్రిక్ టన్నుల దాన్యం వచ్చే అవకాశం
- తూకాలలో తేడా వస్తే కఠిన చర్యలు
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి, కమిషనర్ డిఎస్. చౌహాన్
- రైతులతో ముఖాముఖి..తేమ శాతం తనిఖీ



నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
ఈ వాన కాలంలో రైతులు పండించిన ధాన్యాన్ని అమ్మేందుకు రైతులు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ఎలాంటి సందేహం లేకుండా తీసుకురావాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి, కమిషనర్ డిఎస్. చౌహాన్ కోరారు. దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని, తాలు, తరుగు, తేమ వంటివి లేకుండా తెస్తే తక్షణమే కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేయడమే కాకుండా

మిగతా 2లో..

## అంకిత భావంతో పనిచేయండి..

**చేతకాకపోతే తప్పుకోండి...!**
**సర్వే సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్ల పై మండిపడ్డ సబ్ కలెక్టర్ అమిత్**

మిర్యాలగూడ, నవంబర్ 05,( ప్రజాజ్యోతి ):-
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల సర్వే అందరికి లబ్ది చేకూరేదని సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు అంకితభావంతో పనిచేయాలని, అలసత్వం కూడదని, పని చేతకాక పోతే ఆ హెూదాలో

మిగతా 2లో..



## 8న యాదాద్రి జిల్లా పర్యటన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

శాంతి భద్రతలు, పూర్తి స్థాయిలో పోలీస్ బందోబస్తును పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను, అగ్నిమాపక పరికరాలను , సేవలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖను, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖను, రోడ్ల మరమ్మత్తుల పనులను అర్.అండ్.బి , అధికారులు , శానిటేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా పంచాయితీ శాఖ, ఈ ఏర్పాట్లన్నీ ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సీఈఓ శోభారాణి, భువనగిరి ఎసిపి రవి కిరణ్ రెడ్డి, ట్రాఫిక్ ఎసిపి ప్రభాకర్ రెడ్డి, యాదాద్రి దేవస్థానం ఎసిపి సైదులు,డిఆర్డిఏ నాగిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు

మొదటిపేజీ తరువాయి..

మూడు, నాలుగు రోజుల్లో ధాన్యం అమ్మిన డబ్బులు సైతం జమ చేస్తామని ఆయన వెల్లడించారు. ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 143 మెట్రిక్ టన్నుల దాన్యం వచ్చే



అవకాశం ఉందని తెలిపారు. ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల సన్నదానం రానుందని, తెలంగాణ సన్నధాన్యానికి ఇంటర్నేషనల్ మార్కెట్ ఉందని, తెలంగాణ బియ్యానికి ఒక బ్రాండ్ తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం నల్గొండ జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.రాష్ట్రంలోని ప్రతి పౌరుడు, ముఖ్యంగా రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం సన్నబియాన్ని తినేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యాన్ని సరఫరా చేయాలని నిర్ణయించిందని, ఇందులో భాగంగానే సన్న రకాలపై 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామని, రాష్ట్రంలో ఉన్న రెండు కోట్ల 80 లక్షల మంది రేషన్ కార్డులు ఉన్న ప్రజలకు సన్నబియ్యం సప్లై చేసేందుకు నిర్ణయించడం జరిగిందని, ఇలాంటి విధానం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కూడా గతంలో లేదని తెలిపారు. ఇందుకోసం అధికారులు, సెంటర్ల ఇన్చార్జీలు అంకితభావంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, ఇందుకు మిల్లర్లు, రైతులు సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విధానం విజయవంతమైనప్పుడే రైతులు, ప్రజలు, మిల్లర్లు అందరూ సంతోష పడతారని తెలిపారు. రాష్ట్రంలో పండించిన సన్నవడ్లు రాష్ట్ర వినియోగాలకు ఉపయోగిస్తామని, మొత్తం 36 లక్షల టన్నుల సన్న ధాన్యం రాష్ట్ర ప్రజలకు అవసరమని, మనం పండిస్తున్న 80 లక్షల మెట్రిక్ టన్నులలో కనీసం 50 లక్షల మెట్రిక్ టన్నులు వచ్చినా రాష్ట్ర అవసరాలు తీరుతాయని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ధాన్యం సేకరణ వేగవంతంగా జరుగుతున్నదని, రైతులకు చెల్లింపులు సైతం వెంటనే చేస్తున్నామని, అందువల్ల రైతులు దళారీల మాటలు నమ్మి మోసపోయి ప్రైవేటు



వ్యక్తులకు దాన్యం అమ్మవద్దని కోరారు. రాష్ట్రంలో 7000 కేంద్రాలు ఉన్నాయని, సన్న, దొడ్డు రకాలకు వేరువేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. నల్గొండ జిల్లాలో మొత్తం 340 కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, ఇందులో 80 సన్న ధాన్యం కోసం ప్రారంభించడం జరిగిందని, ఇప్పటివరకు 15,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేయడం జరిగిందని, ఈ నెలలోనే ఎక్కువగా ధాన్యం వస్తుందని, రైతులు ధాన్యానికి సంబంధించి ఏవైనా సందేహాలు, అనుమానాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయవచ్చని ఆయన వెల్లడించారు. రైతులు పూర్తి నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని తీసుకువచ్చేలా అవగాహన కల్పించాలని, ఎక్కడైనా తూకంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. నల్గొండ జిల్లాలో 10 అడ్వాన్సుడ్ క్లీనర్లు, డ్రయర్లు ఏర్పాటు చేయమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 100 హై స్పీడ్ డ్రయర్లు సైతం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, తెలంగాణ రైస్ కు ఒక బ్రాండ్ తీసుకురావాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ సెక్రటరీ అనిత రామచంద్రన్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల డిఎం హరీష్, డిసిఓ పత్య నాయక్, పిఎసిఎస్ అధ్యక్షులు నాగరత్నం రాజు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ రైతులతో ముఖాముఖి మాట్లాడి ఎన్ని రోజుల క్రితం ధాన్యం తెచ్చారని? ఎంత తెచ్చారని?తేమ శాతం ఎలా ఉందని అడగడమే కాకుండా తనిఖీ చేశారు.

## అంకిత భావంతో పనిచేయండి..

మొదటిపేజీ తరువాయి..

పని చేయనక్కర లేదని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ ఘాటుగా చెప్పారు. మంగళవారం స్థానిక ఎఆర్సి గార్డెన్స్ లో జరిగిన మున్సిపాలిటికి చెందిన సర్వే సూపర్వైజర్ల, ఏన్యూమరేటర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో సర్వే పనులను అధికారులు, ఉద్యోగులు సజావుగా నిర్వహిస్తుండగా, సర్వే పనులు వేగంగా జరిగిపోతున్నాయన్నారు.కానీ మిర్యాలగూడ మున్సిపాలిటీలోనే వేగం అందుకోవడం లేదని ఆయన అన్నారు. కమిషనర్ బ్లాక్ మ్యాప్ అందించాలని ఆయన కోరారు. ఈ నెల 6 నుండి ఒకొక్క ఎన్యుమరెటర్ బ్లాక్ లోని ఇళ్లను గుర్తించి స్టికర్లు వేయాలని కోరారు. సర్వే పని జరగడం లేదన్న మాట రావద్దని ఆయన అన్నారు. క్రమశిక్షణతో, చిత్తశుద్ధితో ఉత్సాహంగా సర్వే పకడ్బందీగా పారదర్శకంగా చేయాలని ఆయన కోరారు. వారు చేసిన పనికి శ్రమకు తగ్గ సంతృప్తికర రెమ్యునరేషన్ ఇస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా ఏమైనా సౌకర్యాలు, స్టేషనరి కావాలన్న అందిస్తామని సర్వే మాత్రం పకడ్బందీగా చేయాలని కోరారు. సమావేశంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, టీపిఓ సోమయ్య, టీపిఎస్ అంజయ్య, ఐసీడిఎస్ పిఓ రేఖల మమత, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, ఎంఈఓ ఎల్.బాలునాయక్, మెప్మా టీఎంసి పి.బక్కయ్య, సెర్ఫ్ ఎపిఎం కృష్ణమూర్తిలు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు సర్వం సిద్ధం

మొదటిపేజీ తరువాయి..

జరిగిందని, 3483 మంది ఎన్యుమరేటర్లను నియమించామని, అంతేకాక 349 మందిని రిజర్వులో ఉంచామని, మొత్తం 3832 మంది ఎన్యుమరేటర్లు ఈ సర్వేలో పాల్గొననున్నారని ఆమె తెలిపారు. కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు 349 మంది సూపర్వైజర్లను, రిజర్వులో మరో 37 మందిని మొత్తం 386 మంది సూపర్వైజర్లను నియమించామని, గడిచిన రెండు రోజుల్లో అన్ని మున్సిపాలిటీలు, మండల కేంద్రాలలో సూపర్వైజర్లకు, ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆమె వెల్లడించారు. సమగ్ర కుటుంబ సర్వే కు ఎన్యుమరేటర్లు ఇండ్లకు వచ్చినప్పుడు జిల్లాలోని ప్రజలందరూ పూర్తి సహకారం అందించాలని, ఇందుకు ప్రజలు ఇంటి వద్ద అందుబాటులో ఉండి ఎన్యుమరేటర్లకు వివరాలను తెలియజేయాలని కోరారు. సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను మేరకు ప్రశ్నావళిని రూపొందించడం జరిగిందని, వారు అడిగే సమాచారాన్ని ఎలాంటి తప్పులు లేకుండా సరైన సమాచారం ఇచ్చి సహకరించాల్సిందిగా ఆమె కోరారు. ఎన్యుమరేటర్లు ఇండ్లకు వచ్చినప్పుడు ఇల్లు తాళం ఉన్నట్లయితే మరోసారి ఎన్యుమరేటర్లు తిరిగి ఆ ఇంటిని సందర్శించడం జరుగుతుందని, అందువల్ల ప్రజలు ఎలాంటి అపోహ చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కేవలం సమాచార సేకరణకు సంబంధించింది మాత్రమేనని, ఎలాంటి జనగణన, కుల గణన కాదని ఆమె స్పష్టం చేశారు.

## ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి-నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యనారాయణ

నిడమనూరు, నవంబర్ 05( ప్రజాజ్యోతి): ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యనారాయణ అన్నారు.మంగళవారం మండలంలోని ఊట్కూరు,మారుపాక గ్రామాలల్లో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యనారాయణ ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు .అదేవిధంగా రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించి మద్దతు ధర పోందాలని సూచించారు.రైతులు దళారులకు ధాన్యం అమ్మి నష్టపోవద్దని పేర్కొన్నారు.ప్రభుత్వ సూచనల మేరకు రైతులు తేమ,చెత్త,మట్టిలేని నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ పాల్వాయి శేఖర్ రెడ్డి,యాకుబ్, పరమేష్ గౌడ్,మాజీ జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి మాజీ ఎంపిటిసి సురుగురు చంద్రశేఖర్,మాజీ సర్పంచ్ లు నర్సింగ్ విజయ్, నర్సింగ్ కృష్ణయ్య గౌడ్, మహేష్,చంద్రయ్య,,మేరెడ్డి వెంకటరమణ, ఏఈవో మహేష్ , పంచాయతీ కార్యదర్శి మాధవి,ఐకేపీ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చిత్రం శంకర్,మొగులయ్య,తదితరులు, పాల్గొన్నారు





## టూ టౌన్ ఎస్ఐ నాగరాజు కు బెస్ట్ ఫర్ఫార్మెన్స్ అవార్డు

నల్గొండ నవంబర్ 5 (ప్రజా జ్యోతి):
నల్లగొండ టు టౌన్ ఎస్ఐ రావుల నాగరాజు రాష్ట్ర డిజిపి జితేందర్



చేతుల మీదుగా మంగళవారం బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు అందుకున్నారు. మొబైల్ ఫోన్ రికవరీలో భాగంగా మిస్సింగ్ కంప్లైంట్స్ పై సత్వర చర్యలు చేపట్టి, రికవరి చేయడం లో తెలంగాణ పోలీస్ శాఖలో నల్గొండ జిల్లా పరిధిలోని నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ మొదటి స్థానంలో నిలిచింది. అందులో భాగంగా ఎస్సై నాగరాజు డిజిపి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

## రామపురం క్రాస్ రోడ్ లో ఘనంగా నాగుల చవితి వేడుకలు

కోదాడ టౌన్, నవంబర్ 5( ప్రజా జ్యోతి):
కోదాడ మండల పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్ లో నాగుల చవితి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధల మధ్య మహిళలు పెద్ద ఎత్తున





పాల్గొని ఘనంగా నిర్వహించారు. మంగళవారం వేకువ జాము నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శివలింగానికి అభిషేకం తో పాటు నాగేంద్రుని పుట్ట వద్ద పాలు, కోడిగుడ్లు, పూలు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సుబ్రమణ్య స్వామి కళ్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. భారీగా తరలివచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్య స్వామి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించనున్న ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

తిరుమలగిరి (సాగర్), నవంబర్ 05, (ప్రజాజ్యోతి):
నేడు తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డు నందు ఐకెపి కేంద్రాన్ని నాగార్జున సాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ కృష్ణ నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు ఐకెపి కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# లబ్ధిదారులకు సన్న బియ్యం

మొదటిపేజీ తరువాయి..

నాలుగింతలు పెంచడం జరిగిందని, కేవలం 10 శాతం బ్యాంకు గ్యారంటీతో సీఎంఆర్ కేటాయించడం జరుగుతున్నదని, పెండింగ్లో ఉన్న మిల్లర్ల మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్పోర్ట్ చార్జీలను సాధ్యమైనంత త్వరగా చెల్లించడం జరుగుతుందని తెలిపారు. సన్నధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, రెండు కోట్ల 80 లక్షల మంది రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని ఇవ్వాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం అని, ఇందుకోసం మిల్లర్లు, అధికారులందరూ అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. గత 5 సంవత్సరాలుగా పెండింగ్లో



ఉన్న 900 కోట్ల రూపాయల ట్రాన్స్పోర్ట్ చార్జెస్ ను కేంద్రం నుంచి తీసుకురావడం జరిగిందని, ఇకపై మిల్లర్లకు వచ్చే ప్రతి బెనిఫిట్ ను సకాలంలో అందిస్తామని ఆయన తెలిపారు. ఖరీఫ్, రబీ సిఎంఆర్ లో నల్గొండ జిల్లా ముందు ఉందని, ఖరీఫ్ 99 శాతం, రబీ 75 శాతం సీఎంఆర్ పూర్తి చేయటం పట్ల ఆయన అభినందించారు. తక్కినది కూడా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఇకపై మిల్లర్లు సీఎంఆర్ చెల్లింపులో డిఫాల్ట్ అన్న పదమే రాకుండా చూసుకోవాలని కోరారు. బ్యాంకు గారెంటీ అన్నది కేవలం సీఎంఆర్ వరకు మాత్రమేనని, ఎలాంటి బాకీ కి సంబంధం లేదని, మిల్లరు ఎప్పుడు సీఎంఆర్ చెల్లిస్తే అప్పుడు బ్యాంకు గ్యారంటీ విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకు గ్యారంటీతో పోలిస్తే మిల్లర్లకు వచ్చే లాభం మూడు శాతం ఎక్కువ ఉందని ఆయన చెప్పారు. మిల్లర్లకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు.
గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం సేకరణ నోడల్ అధికారి అనిత రామచంద్రన్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరణ చేయాలని కోరారు. రైతు ప్రాధాన్యంగా రైతును దృష్టిలో పెట్టుకొని ఇటు మిల్లర్లు, అటు అధికారులు కృషి చేయాలని, అన్ని కేంద్రాలలో ట్రాన్స్పోర్ట్, ట్రక్స్, తేమ వంటి సమస్యలు లేకుండా పరిష్కరించాలని, ధాన్యం సేకరణను దగ్గరుండి పర్యవేక్షించాలని కోరారు. జిల్లా మిల్లర్ల సంఘం అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ సన్నరకం ధాన్యానికి ఓటీఆర్ నిర్ణయించాలని, పెండింగ్లో ఉన్న మిల్లింగ్ చార్జెస్ వెంటనే రిలీజ్ చేయించాలని, పెండింగ్ లో ఉన్న ఖరీఫ్ ,రబీ సిఎంఆర్ చెల్లింపుకు వెసులుబాటు కల్పించాలని, ఒకటి రెండు టన్నుల చెల్లించాల్సి ఉన్న 33 మిల్లులను డిఫాల్ట్ లో పెట్టకుండా వారికి కూడా సీఎంఆర్ కేటాయించాలని కోరారు.
మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఓ టి ఆర్ సాధ్యం కానీ పక్షంలో ప్రోత్సాహం ఇవ్వాలని, గతంలో పెండింగ్లో ఉన్న చార్జీలు అన్నిటిని ఇప్పించాలని, ప్రభుత్వం నుండి పూర్తి సహకారాన్ని కోరుతున్నామని, ప్రభుత్వ సహకారంతో బాయిల్డ్ రైస్, రా రైస్, సిఎంఆర్ డెలివరీ సకాలంలో చేస్తామని, చిన్నచిన్న సమస్యలన్నిటిని పరిష్కరించాలని కోరారు. అనంతరం కమిషనర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ధాన్యం సేకరణ లో తాలు, తరుగు, తేమ వంటివి నియంత్రించాలని, ప్రతి ధాన్యం కేంద్రానికి ధాన్యాన్ని శుభ్రం చేసే యంత్రాలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా మెకనైజ్డ్ క్లీనర్లు ఏర్పాటు చేయాలని, ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే తరలించాలని, నిబంధనలకు లోబడి తేమ ఉంటే వెంటనే తరలించాలని, సన్న, దొడ్డు రకాలను వేరువేరుగా గుర్తించి కొనుగోలు చేయాలని, ధాన్యం సేకరణలో ఎలాంటి వ్యతిరేకత లేకుండా చూసుకోవాలని, లీగల్ మెట్రాలజీ అధికారులు కొనుగోలు కేంద్రాలకు వెళ్లి కాంటాలను తనిఖీ చేయాలని ఆదేశించారు.
అంతకు ముందు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నల్గొండ జిల్లా రైస్ మిల్లర్లు రాష్ట్రానికే ఆదర్శంగా ఉన్నారని, అడిగిన వెంటనే ప్రభుత్వం విధించిన షరతులతో బ్యాంకు గ్యారంటీకి అనుమతించడం జరిగిందని తెలిపారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ 2024-25 వానకాలం ధాన్యం కొనుగోలుపై వివరాలు అందజేశారు. జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, డిఆర్డిఓ నాగిరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, ఎల్డిఎం శ్రామిక్, జిల్లా సహకార శాఖ అధికారి పత్య నాయక్, రైస్ మిల్లర్ల ప్రతినిధులు, ఏపీఎంలు, అసిస్టెంట్ రిజిస్టర్ లు,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# దళితుల పక్షపాతి వంగవీటి రామారావు

### ఎస్సీ కాలనీకి రామారావు చేసిన సేవలు కొనియాడలేనివి

### కొంతమంది స్వార్ధ రాజకీయాల కోసం ఆయనపై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారు

కోదాడ టౌన్, నవంబర్ 5 (ప్రజా జ్యోతి):
కొమరబండ గ్రామ ముద్దుబిడ్డ దళితుల పక్షపాతి వంగవీటి రామారావు మీద తమ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం రాజకీయ పబ్బం గడుపుకోవడానికి కొందరు స్వార్ధ రాజకీయ నాయకులు పెట్టే ప్రలోభాలకు తలవగ్గి దళితుల పక్షపాతి అయిన వంగవీటి రామారావు పై నిన్న కొంతమంది తప్పుడు ప్రచారాలు చేస్తూ ఆయన మాటలను వక్రీకరించే విధంగా మాదిగ జాతిని కించపరచాడు అనే నెపంతో కోదాడ నడిబొడ్డున ఆయన చిత్రపటాన్ని కాల్చి దహనం చేస్తూ అవమానపరచడానికే నిరసనగా కొమరబండ దళిత సంఘాల ఆధ్వర్యంలో నేడు రంగా థియేటర్ చౌరస్తాలో ఆయన వంగవీటి రామారావు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ నిరసన కార్యక్రమాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ కొమరబండ గ్రామానికి వంగవీటి రామారావు చేసిన కృషి అమోఘమని ఆయన ఎంపీపీగా చేసిన కాలంలోనే కొమరబండ గ్రామంలో ప్రతి మూలన సిసి రోడ్లను నిర్మించి గ్రామంలో నీటి కొరతను తీర్చడానికే రెండు వాటర్ ట్యాంకీలను ఏర్పాటు చేసి గ్రామాన్ని సస్యశ్యామలంగా మండలంలో మొదటి స్థానంలో నిలబెట్టిన ఘనత వంగవీటి రామారావు ని వారు ఆయనను కొనియాడారు. కొందరు స్వార్ధ రాజకీయ నాయకులు వారి రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఆయన మీద బురద చెల్లె ప్రయత్నం చేశారే తప్ప ఆయన దళితులకు దళితుల పక్షపాతి అని ఈ సందర్భంగా వారు అన్నారు. అనంతరం కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని వంగవీటి రామారావు చిత్రపటాన్ని కాలుస్తూ అవమానపరిచిన సదర వ్యక్తులపై తగు విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక



స్టేషన్ నందు దరఖాస్తు అందజేశారు, ఈ కార్యక్రమంలో కొమరబండ మత్స్య శాఖ చైర్మన్ దేవపంగు వెంకటి,మత్స్యశాఖ మాజీ అధ్యక్షులు దేవపంగు చిన్న శంబయ్య,మాజీ వార్డు నెంబర్లు కొలికపంగు వెంకటేశ్వర్లు,దేవపంగు శ్రీను,దేవపంగు ధనమూర్తి,బాలకృష్ణ,దేవపంగు సత్యనారాయణ,రాంపంగు శ్రీను, కొలికపంగు కాంతయ్య,నెమ్మాది నాగరాజు,చింతా సుధాకర్,దాసరి నాగరాజు, గుంజలూరి రామారావు,తమలపాకుల సిద్దు,చింతా అన్వేష్, మనోహర్,ప్రేమ్ కుమార్,పలువురు దళిత నాయకులు,యువకులు పాల్గొన్నారు.

## నేటి నవంబర్ 06 నుంచి 19 వరకు సమగ్ర ఇంటి కుటుంబ సర్వే

నిడమనూరు,నవంబర్ 05(ప్రజాజ్యోతి):
నిడమనూరు మండలపరిధిలోని గ్రామాల్లో నేటినుంచి 19వరకు సమగ్ర ఇంటి కుటుంబ సర్వే చేయనున్నట్లు నిడమానూరు తహాశీల్దార్ కృష్ణయ్య తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక ,విద్య, ఉపాధి ,రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటి కుటుంబ సర్వే ) నవంబర్ 6 – 19వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది.అదేవిధంగా మండలంలో 29గ్రామాలకు గాను 98 ఎన్యుమనేటర్ లు౦09సూపర్ వైజర్ లు కలిపి మొత్తం 107మంది సిబ్బంది సర్వే కు హాజరు కానున్నట్లు తహశీల్దార్ కృష్ణయ్య పేర్కొన్నా.గ్రామాల్లో ఎన్యుమనేటర్ లు అధికారి మొదటి మూడు రోజులకుటుంబాలను




గుర్తించడంతో పాటు యజమాని పేరుతో ఉన్న స్టిక్కర్ ను ఇంటికి అంటిస్తారు . ఉదాహరణకు ఒక ఇంట్లో రెండు కుటుంబాలు ఉండొచ్చు మూడు కుటుంబాలు ఉండొచ్చు .మొదటి మూడు రోజులు మాత్రం కుటుంబ యజమానిని గుర్తించిన తర్వాత కుటుంబ నిర్ధారణ చేయించుకోవాలి.మ్యారేజ్ అయ్యి వేరువేరుగా ఉంటున్న అదొక కుటుంబంగా పరిగణించబడుతుంది.అది మీరు ఇచ్చిన సమాచారం మాత్రమే తీసుకోబడుతుందని తెలిపారు.ఇంటి దగ్గరికి వచ్చిన అధికారికి,ఇంటి కుటుంబ యజమాని ,కుటుంబ సభ్యుల ఆధార్ కార్డుల, రేషన్ కార్డ్ నెంబర్, (భూమి ఉంటేనే )భూమికి సంబంధించిన వివరాలతో సమాచారంతో ఉండాలని పేర్కొన్నారు . ముఖ్య గమనిక:ఎలాంటి జిరాక్స్ పత్రాలు కాని డాక్యుమెంట్లు కాని ఇవ్వనవసరం లేదని తెలియజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నాంపల్లి, నవంబర్,05(ప్రజా జ్యోతి):
మండలంలోని 23 గ్రామాలలో 47 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కావడం జరిగింది. మంగళవారం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నాంపల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమన్నారు. అనంతరం మండల కేంద్రంలో దొడ్డు రకం వరి దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. మధ్య దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను



రైతులు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, గజ్జల శివారెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గఫార్, మెల్లవాయి శేఖర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు పానగంటి వెంకటయ్య గౌడ్, రేవల్లి మాజీ సర్పంచ్ కొండేటి వెంకటయ్య, ఏరెడ్ల వెంకట్ రెడ్డి, తుమ్మలపల్లి మాజీ ఎంపీటీసీ అన్నేపాక సరితా కిరణ్, గట్లమల్లేపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మి వెంకట్ రెడ్డి, మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, సంగేపు గణేష్, అన్నేపాక హరీష్ ,వడ్త్యా రాజేందర్, జంపాల సైదులు, కామిశెట్టి యాదయ్య, గాదేపాక రాజు, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఎదుల్ల కోటేష్, కస్తూరి గోవర్ధన్, కోరే శివ, చత్రపతి, ముదిగొండ సైదులు, దండిగ అంజి, మరియు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా

### అనారోగ్యం తో మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత చెక్కు అందజేత పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తామని భరోసా : జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ నవంబర్ 5 (ప్రజా జ్యోతి)
జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం లో పనిచేస్తూ



అనారోగ్య కారణంగా మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ రతన్ లాల్ కుటుంబ సభ్యులు అయిన కుమారుడికి రెండు లక్షల రూపాయలు అందజేసి జిల్లా ఎస్పీ పరామర్శించి, మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని చెప్పారు. పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో చనిపోయిన పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుళ్ల కు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విదంగా పనిచేయాలి జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయంలోనిఆర్మ్డ్ రిజర్వ్డ్



విభాగంలో పనిచేస్తున్న ఎనిమిది మంది కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ తన కార్యాలయంలో పట్టీలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణతో బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సంతోష్ జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్, సోమయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు బోనస్ డబ్బులు చెల్లించాలని ధర్నా నిర్వహించిన బీజేపీ నాయకులు

భువనగిరి,నవంబర్ 5(ప్రజాజ్యోతి):
భువనగిరి పట్టణ శాఖ మరియు మండల శాఖ అధ్యక్షులు రత్నపురం బలరాం చిర్కా సురేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రైతులు పండించిన,పంటను ఐకెపి సెంటర్లు త్వరగా ప్రారంభించి రైతుల వద్ద నుండి వడ్ల కొనుగోలు



వెంటనే చేయాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు వరి ధాన్యంపై,500 రూపాయల బోనస్ వెంటనే రైతులకు అందజేయాలని డిమాండ్ చేస్తూ,స్థానిక భువనగిరి తహెసిల్దార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,పడమటి జగన్ మోహన్ రెడ్డి,మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు రైతులకు,పెట్టుబడి సహాయం ఎకరాకు 7500 రూపాయల చొప్పున,ఇస్తామని రైతులకు మరియు,కౌలు రైతులకు ఆర్థిక భరోసా ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తరువాత,ఇప్పటి వరకు ఎవరికీ ఎలాంటి సహాయం ఇవ్వలేదని అన్నారు.రైతును మోసం చేసిన ఏ ప్రభుత్వం మనుగడ సాధించదని త్వరలో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు జెన్నెపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి,నాగు వినోద్ యాట, వెంకట్,మాజీ కౌన్సిలర్ నరాల శ్రీను,మాటూరి అనిల్ మాణిక్యం,రెడ్డి,కాల భైరవ ఎంగిలి,లక్ష్మణ్,క్యాసాని శ్రీనివాస్,కొలిచెలిమి మల్లి ఖార్జున్ కానుకుంట్ల రమేష్, మట్టే వేణు,గోపాల్ బబ్బూరి సురేష్,శ్రీకాంత్,బొజ్జ శివ ప్రసాద్,మల్లారెడ్డి,వల్లపు అశోక్,మాటూరి ఆంజ నేయులు,తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న వ్యాఖ్యలు నిరసిస్తూ... కాంగ్రెస్ శ్రేణుల మౌన ప్రదర్శన

మిర్యాలగూడ, నవంబర్ 05,( ప్రజాజ్యోతి ):
మిర్యాలగూడ బీసీ గర్జన సభలో తీన్మార్ మల్లన్న చేసిన దూషణలు జిల్లా కాంగ్రెస్ లో అలజడలు రేపాయి... మల్లన్న వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో కాంగ్రెస్ బీసీ నాయకులు మూతికి నల్ల రిబ్బన్లు కట్టుకొని మౌన ప్రదర్శన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ కు పెద్ద ఎత్తున చేరుకున్న బీసీ నాయకులు అక్కడ నుండి రాజీవ్ చౌక్ వరకు మౌన ప్రదర్శనతో నిరసన చేపట్టి తిరిగి రాజీవ్ భవన్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, గుండు నరేందర్ గౌడ్ లు మాట్లాడుతూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ, కాంగ్రెస్ బి ఫాంపై ఎమ్మెల్సీగా గెలుపొంది కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిని, మంత్రులను, ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు చేయటం మల్లన్న వైఖరికి నిదర్శనం అన్నారు. పార్టీలో ఉన్నప్పుడు మంత్రులను పొగడ్తలతో ముంచెత్తి ఏరు దాటాక తెప్ప తగిలేసిన చందంగా దూషించటంసబబు కాదన్నారు.ఈ వ్యాఖ్యలు కింది స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల్లో తీవ్ర మనోవేదన నింపాయని అన్నారు. అనుచిత వ్యాఖ్యలకు పాల్పడ్డ మల్లన్న బర్త్ రఫ్ చేయాలని, తక్షణమే పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దామరచర్ల మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
బుధవారం, 06 నవంబర్ 2024

## నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

**- రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**
**- సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి**

చౌటుప్పల్, నవంబర్ 5 ( ప్రజా జ్యోతి )
రైతులు తాలు లేకుండా సరైన తేమ శాతం ఉండేలా కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని సింగిల్ విండో





చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి అన్నారు. మంగళవారం తాళ్ల సింగారం, పంతంగి, అంకిరెడ్డిగూడెం,గుండ్ల బావి,ఎస్.లింగోటం,నేలపట్ల,మందోళ్లగూడెం,ఏఎంసి చౌటుప్పల్ కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి సందర్శించారు.రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు.తేమశాతం 17 లోపు ఉండేటట్టు ధాన్యాన్ని ఎండబెట్టుకోవాలని రైతులకు తెలిపారు.కొనుగోలు కేంద్రాలలో మంచినీటి సౌకర్యం,విద్యుత్ సౌకర్యం, కల్పించాలన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సీరియల్ నెంబర్ ప్రకారం రైతులు తమ ధాన్యాన్ని ఎండబెట్టుకొని పట్టుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ఏ.ఈ.ఓ లు ధృవీకరించిన ధాన్యాన్ని తూకం వేసి కేటాయించిన రైస్ మిల్లుకు పంపాలని కోరారు. గన్ని బ్యాగుల కొరత లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘు కార్యదర్శి వై.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల పక్షపాతి వంగవీటి రామారావు

కోదాడ టౌన్, నవంబర్ 5 (ప్రజా జ్యోతి) :
దళితుల పక్షపాతి వంగవీటి రామారావు అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పులి సులోచన రావు అన్నారు. కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. కొంతమంది స్వార్థ



రాజకీయాల కోసమే కావాలని ఆయన పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వంగవీటి రామారావు కొమరబండ గ్రామంలో మాదిగల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఎస్సీ కాలనీలో మౌలిక సదుపాయాలు సిసి రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. కోదాడ ఎంపీపీగా ఉన్న సమయంలో మాదిగల ఆ భివృద్ధి కోసం మండల వ్యాప్తంగా ఉన్న ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కొండ పూర్ణచంద్రరావు మాదిగ, ప్రధాన కార్యదర్శి గద్దల వెంకటేశ్వర్లు మాదిగ, కూచిపూడి మాజీ సర్పంచ్ సుందర్ రావు మాదిగ, పులి రాజారావు మాదిగ, ఎర్రమల నాగార్జున, బండి చిన్నకోటయ్య మాదిగ, పోలంపల్లి జాన్ మాదిగ, బండి సత్యం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

– ప్రతి మహిళకు రూ.2500 ఇవ్వాలని డిమాండ్

నాంపల్లి,నవంబర్,05(ప్రజా జ్యోతి):
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి, ప్రతి ప్రతి మహిళకు రూ.2500 ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున ప్రభుత్వానికి




విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఎసెల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తిచేసి నల్లగొండ మండలంలో పిల్ల కాలువ ద్వారా ప్రతి ఎకరానికి నీరు అందించాలన్నారు. చందనపల్లిలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ తో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయన్నారు.డంపింగ్ యార్డును తక్షణమే తొలగించాలన్నారు.

## పేదల కోసం పనిచేసిన రత్నారెడ్డి


సంస్థాన్ నారాయణపురం,
నవంబర్ 05, (ప్రజాజ్యోతి) : దిగవంగత కొత్తగూడెం మాజీ సర్పంచ్ దోనూరు రత్నారెడ్డి నిరంతరం పేదల కోసం పనిచేశాడని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు గుంటోజు శ్రీనివాసాచారి అన్నారు. సంస్థాన్



నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామంలో మంగళవారం దోనూరు రత్నారెడ్డి 22వ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ ఆచారి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం, భూమిలేని పేదల కోసం దోనూరు రత్నారెడ్డి పోరాడారని గుర్తు చేశారు. 30 సంవత్సరాలు సర్పంచ్ గా సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశాడని కొన్ని ఎడారు. నమ్మిన సిద్ధాంతం కోసం సిపిఎం పార్టీ ఎదుగుదలకు రత్నారెడ్డి పోరాడారని వివరించారు. ఆయన ఆశయ సాధన కోసం ముందుకు నడవాలన్నారు. రాచకొండ కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో దోనూరు బుచ్చిరెడ్డి, ఉడుత గాలయ్య, గ్రామ శాఖ కార్యదర్శి చెరుకు నరసింహ, కొమ్ము మల్లేష్, రొమ్ముల గాలయ్య, దోనూరు లక్ష్మారెడ్డి, దోనూరు భాస్కర్ రెడ్డి, చెరుకుపల్లి బజారు, ఘనం సత్తయ్య, రాచకొండ నరసింహ, అంజిరెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుద్ధముక్కపై నాగదేవత ప్రతిమ

అనంతగిరి నవంబర్05 ( ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని వెంకటరాంపురం గ్రామానికి చెందిన వెంగళం నరేష్ అనే సూక్ష్మ కళాకారుడు నాగుల చవితి సందర్భంగా సుద్దముక్కపై నాగదేవత ప్రతిమను చెక్కి తన భక్తిని చాటుకున్నాడు.సూక్ష్మ కళాకారుడు నరేష్ గతంలో శుద్ధముక్కలపై,బియ్యపు గింజలపై ప్రముఖ మేధావులు,జాతీయ నాయకుల ప్రతిమల తోపాటు దేవుళ్ల ప్రతిమలను చెక్కి జాతీయస్థాయిలో అనేక అవార్డులను అందుకున్నాడు.సుద్ద ముక్కపై నాగదేవత ప్రతిమను చూసి కళాకారుని పలువురు అభినందించారు. సూక్ష్మ కళాకారుల్లో తనదైన ముద్ర వేసుకుని గిన్నిస్ బుక్ రికార్డులో తన పేరును నమోదు చేసుకొని చరిత్ర సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.



## ఘనంగా సాయి మందిరం వార్షికోత్సవ వేడుకలు

నడిగూడెం ,నవంబర్ 5, ప్రజా జ్యోతి:
నడిగూడెంలోని శిరిడి సాయిబాబా మందిరం 23 వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాబా వారికి పంచామృతాలతో పలరసాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం బాబా వారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. కోదాడకు చెందిన జానకి రామయ్య గురూజీ



భక్తులకు సాయి సత్సంగం ఆధ్యాత్మిక సందేశం అందించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు వార్షికోత్సవ వేడుకలకు సహకరించిన దాతలను సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రేపాల పురుషోత్తం ఎంవీ రమణారావు ,మహేష్ ,గజ్జి అప్పారావు, దివ్వెల శ్రీనివాసరావు ఉపేందర్ దయాకర్ చిల్లంచర్ల సత్యనారాయణ ,కిరణ్ కుమార్ వందనపు సూర్యప్రకాశరావు ,విజయ ఉషారాణి, ఉష, మందిర పూజారి రాజశేఖర్ శర్మ పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను గడువులోగా పూర్తి చేయాలి: ఆర్డీవో

నడిగూడెం, నవంబర్ 5, ప్రజా జ్యోతి:
సమగ్ర కుటుంబ సర్వేను గడువులోగా పూర్తి చేయాలని ఆర్డీవో



సూర్యనారాయణ ఎన్యుమారెటర్లను కోరారు. మండల కేంద్రంలో రైతు వేదిక నందు మంగళవారం ఎన్యుమారెటర్ల కు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ డి.హేమలత ఎన్యుమారెటర్లు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి నిరోధకపై అవగాహన కార్యక్రమం

నల్గొండ టౌన్ నవంబర్ 5 (ప్రజా జ్యోతి):
అవినీతి నిరోధక వారోత్సవాల్లో భాగంగా, న్యూ ఇండియా అస్యూరెన్స్ నల్గొండ శాఖ ఆధ్వర్యంలో, సోమవారం బొట్టుగూడ




హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, డ్రాయింగ్ పై పోటీలు నిర్వహించారు.అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడంతో పాటు అవినీతి నిరోధకం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తీగల శంకరయ్య, ఉపాధ్యాయుల బృందం, అస్సూరెన్స్ కంపెనీ వారు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

నాగారం నవంబర్ 05 ప్రజా జ్యోతి:
విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందిన సంఘటన మండల పరిధి లోని



వర్ధమానుకోట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆకుల నాగయ్య రోజమేపుతుండగా తన వ్యవసాయ పొలం వద్ద పశువుల మేపుతుండగా కాడి ఎద్దుకు ట్రాన్స్ఫార్మ్ పక్కన విద్యుత్ తీగలు తగిలి ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన ఎద్దు విలువ 90000 ఉంటుంది. వ్యవసాయ అరక ఎద్దు చెందడంతో రైతు కన్నీరు మునుఇరుగా విలపించారు. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి రైతును ఆదుకోవాలని రైతు వాపోయారు.

## పత్తి, వరి తేమ లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**-పాలడుగు నాగార్జున సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**



నాంపల్లి,నవంబర్,05(ప్రజా జ్యోతి):
వరి, పత్తి తేమా లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర ప్రకటించి, వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలలో దళారుల బెడద లేకుండా చూసి మద్దతు ధర ఇవ్వాలన్నారు. దళారులు ఊర్ల మీద ఎగబడి డిజిటల్ కాంటాలు పెట్టి తూకాలలో మోసం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరుగాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే స్థితికి వస్తుందన్నారు.పత్తి రంగు మారిన అన్ని రకాల పత్తిని తీసుకుని మద్దతు ధర కల్పించాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం మహాసభలకు ఏర్పాట్లు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాంపల్లి, మర్రిగూడ మండల కార్యదర్శిలు నాంపల్లి చంద్రమౌళి, ఏర్పుల యాదయ్య, కెవిపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బోట్ల శివకుమార్, మండల కమిటీ సభ్యులు వాష్పాక ముత్తిలింగం, దేవయ్య, నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య, దామెర లక్ష్మి గిరి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ భూమి

# కంటికి కనిపిస్తే కబ్జా...

అనంతగిరి నవంబర్05 ( ప్రజా జ్యోతి):
ప్రభుత్వ భూమి కంటికి కనిపిస్తే కబ్జా చేసేందుకు చేతివాటం కలిగిన పెద్దలు, గ్రామ నాయకులు వినలేని ఉత్సాహం చూపిస్తుంటారు. ప్రభుత్వాలు మారుతున్న నాయకులు చేసే భూ దందాలను మాత్రం అధికారులు కట్టడి చేసే పరిస్థితి లేకుండా పోయింది. గత ప్రభుత్వాల అండతో నాయకులు ప్రభుత్వ భూములను రైతుల దగ్గర నుండి అక్రమంగా లాకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. భూముల స్వాధీనం విషయంలో ఎలాంటి పనిచేయడానికైనా వెనకాడడం లేదు. గ్రామ నాయకులుగా చలామణి అవుతు అక్రమాలకు పాల్పడుతున్నారు.

ఇలాంటి వారికి ప్రభుత్వ అధికారులు కొందరు ఆశావాహులు లంచాలకు ఆశపడి పూర్తి సహాయ సహకారాలు అందించడంతో అడ్డు అదుపు లేకుండా పోయింది. మండలంలోని ఖానాపురం గ్రామంలో 50వ సర్వేనెంబర్ ప్రభుత్వ భూములను అక్రమించిన కబ్జాదారుల నుండి భూములను స్వాధీనం చేసుకొని కబ్జాదారులపై కేసులు నమోదు చేయాలని ఆ భూమి హక్కుదారులు డిమాండ్ చేస్తున్నారు.

ఖానాపురం రెవెన్యూ పరిధిలో అజ్మీర తండా గ్రామ శివారులో ఉన్న 50వ సర్వేనెంబర్ లో ప్రభుత్వ భూమి ని ఆక్రమించేందుకు గ్రామంలో కొందరు నాయకులు అర్ధరాత్రి వేళ కోదాడకు చెందిన వ్యక్తులను తీసుకువచ్చి మా భూముల చుట్టూ రాళ్ల స్తంభాలతో కంచే వేశారు. ఇదేమిటని ప్రశ్నిస్తే గత ప్రభుత్వ అండతో నాయకులు ఇబ్బందులకు గురి చేస్తూ బెదిరించి దాడికి పాల్పడ్డారు. పలుమార్లు తహసీల్దార్ కార్యాలయంలో పోలీస్ స్టేషన్లో పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేసిన చర్చకు రాకుండా తప్పించుకొని తిరుగుతున్నారని వాపోతున్నారు. 50 సర్వే నెంబర్ లో ఉన్న భూమిని వదిలి పెట్టాలంటే కొంత మొత్తంలో పారితోషకం చెల్లించమని గ్రామ నాయకులు కొందరిని డిమాండ్ చేశారు. కొందరు ఇవ్వనని ఎదురు తిరిగినందుకు వారిపై కక్ష కట్టి ఆ భూమిని ఇతరులకు అమ్మేందుకు సిద్ధమయ్యారు. రెవెన్యూ అధికారుల వద్ద మొరపెట్టుకుంటే గతంలో పాతిన స్తంభాలను తొలగించారు. కొంతకాలం ఆగిన తర్వాత మరో మారు 50వ సర్వే నెంబర్ లో కొంత భాగాన్ని అక్రమించేందుకు చుట్టుపక్కల రైతులకు తెలియకుండా గ్రామానికి సంబంధంలేని ఎస్సీ కులానికి చెందిన వారితో రేకుల షెడ్డును ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారి దగ్గర నుండి భూములను స్వాధీనం చేసుకొని ఆ భూములను గతంలో పేదలకు పట్టాలు ఇచ్చిన వారికి అందించాలని అధికారులను కోరుతున్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

**భూములను ఆక్రమించి అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు**

ప్రభుత్వ భూములు ఆక్రమించి అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఖానాపురం గ్రామంలో గత గ్రామ పంచాయతీ పాలకులు పంచాయతీ పాలకమండలి సభ్యుల చేత 50వ సర్వే నెంబర్లు రెండెకరాల భూమిని క్రీడా ప్రాంగణానికి గ్రామపంచాయతీ తీర్మానం చేయించారు. క్రీడా ప్రాంగణం బోర్డును ఏర్పాటు చేసి మసిబూసి మారేడు కాయ చేసి ఒకరి నుండి ఒకరికి కొద్ది కొద్దిగా అమ్ముతూ కబ్జాలకు పాల్పడ్డారు.ఈ విషయం గ్రామంలో బహిర్గతం కావడంతో అక్రమ దారుల పై ఫిర్యాదు చేసిన ప్రభుత్వ భూమేనని మండల రెవెన్యూ అధికారులకు అంటి అంటున్నట్లుగా వ్యవహరించారు.ప్రభుత్వ భూముల అక్రమలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు పలుమార్లు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించిన వచ్చినట్టుగా వచ్చి నామమాత్రంగా విచారణ జరిపి వదిలేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. గతంలో పట్టాలు ఉండి భూమి కనిపించని పేదలకు ఆ భూమి ఇవ్వాలని కోరుతున్నాను.

**సామాన్యుల భూములను ఆసరా చేసుకొని కబ్జాలు: కట్ల నరసింహారెడ్డి, రైతు**

ఖానాపురం గ్రామ పరిధిలో 50వ సర్వే నెంబర్ లో 70 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉన్నది. ఆ సర్వే నెంబర్ కు ఆనుకొని ఉన్న రైతు వారి భూమి నాది అక్రమించేందుకు ఖానాపురంలో కొందరు నాయకులు నాపై దాడికి పాల్పడ్డారు. పట్టా కలిగివున్న నా భూమి చుట్టూ గతంలో కొలిపించి నిర్ణయించాము. నా వద్ద ప్రభుత్వ భూమి ఉన్నదని ఖానాపురం గ్రామ నాయకులు కొందరు గత ప్రభుత్వ అధికారాన్ని అడ్డం పెట్టుకొని అర్ధరాత్రి వేళ గ్రామానికి సంబంధంలేని



వ్యక్తులను తీసుకొని గతంలో రాళ్ల స్తంభాలతో చుట్టూ కంచె వేశారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ఎస్సీ అట్రాసిటీ కేసులను పెట్టే విధంగా దాడులకు పాల్పడ్డారు. నా భూమిలో ప్రభుత్వ భూమి ఉన్నదని అధికారులు పక్కాగా ధ్రువీకరణ చేస్తే ప్రభుత్వానికి, పేదలకు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు.

**ప్రభుత్వ భూములపై ఆక్రమణ గురైతే ఎలాంటి వారినైనా సహించేది లేదు ఎమ్మార్వో హేమ బిందు.**

ప్రభుత్వ భూములు ఆక్రమణ గురైనట్లు గా నిర్ధారణ జరిగితే ఎలాంటి వారినైనా సహించేది లేదని అన్నారు.50వ సర్వే నెంబర్ భూమిని గ్రామపంచాయతీ అధికారులకు అప్పగించినట్లు ఎమ్మార్వో హేమ బిందు తెలిపారు. ఈ సర్వేనెంబర్ గల భూమిని ఆక్రమించిన భూకబ్జాదారు నుండి స్వాధీనం చేసుకుని గ్రామపంచాయతీ అధికారులకు అందించి మరో మారు భూమి కబ్జా కాకుండా నిఘ ఉంచాలని సూచించారు.

**ప్రభుత్వ భూమిని నిరుపేద గిరిజనులకు అందించి ఆదుకోవాలి.. కాంగ్రెస్ నాయకుడు బానోత్ కాంతారావు..**

50వ సర్వేనెంబర్ లో రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి తీసుకొని అజ్మీర తండ గ్రామంలో నిరుపేదలైన గిరిజనులకు పంపిణీ చేయాలని కాంగ్రెస్ నాయకుడు కాంతారావు ఎమ్మెల్యే పద్మావతికి వినతి పత్రం అందించారు.

ప్రజాజ్యోతి



# రాష్ట్ర చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామన్ కు ధన్యవాదాలు

## పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు చేనేత సమస్యలపై కమిషనర్కు వినతి

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 05 (ప్రజాజ్యోతి)

పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేనేత మిత్ర పొదుపు పథకం పూర్తి చేసి చేనేత కార్మికులకు డబ్బులు ఇప్పించినందుకు రాష్ట్ర చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామన్ ను మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు



తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చేనేత మిత్ర పొదుపు పథకం పునరుద్ధరించాలని కోరారు. అలాగే చేనేత కార్మికులకు రుణమాఫిని త్వరగా చేయ్యాలని అన్నారు.

ప్రతి చేనేత కార్మికునికి నేరుగా వారి అక్కౌంటలో నేలకు 3000 వేల రూపాయలు వేయలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు తడక రమేష్ పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు ఉపాధ్యక్షులు భారత భూషణం ప్రధాన కార్యదర్శి బొమ్మ హరిశంకర్ సహాయ కార్యదర్శి బిట్ల గణేష్ కోశాధికారి రుద్ర సూర్యప్రకాష్ కార్యవర్గ సభ్యులు పొట్టబత్తిని వేణు కట్కం శ్యామ సుందర్ గుండేటి శివరాజ్ కూరపాటి భాస్కర్ గుండు రాజేశ్వరి గుర్రం హేమలత తదితరులు పాల్గొన్నారు.

# మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

మిర్యాలగూడ, నవంబర్ 05,( ప్రజాజ్యోతి ):



మనస్థాపంతో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన మంగళవారం మిర్యాలగూడ మండలం ల క్ష్మ ప ౦ ౦ లో చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై పి. లోకేష్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు పాతకోటి సైదులు (55) ఆళ్లగడపలో చెరువు వద్ద కాపలాదారుగా పనిచేస్తూ ఉంటాడని,మంగళవారం గ్రామానికి వచ్చిన సైదులు రామాలయం సమీపంలో పురుగుల మందు సేవించాడు. గమనించిన గ్రామస్తులు, బంధువులు 108 లో మిర్యాలగూడ తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. 20 సంవత్సరాల క్రితమేభార్య చనిపోగా, మూడు సంవత్సరాల క్రితం చిన్న కుమారుడు మృతి చెందాడని నారి నుండి ఒంటరి జీవితం అంటూ నిత్యం బాధపడేవాడని తెలిపారు. మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతునికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు శైలేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

# నాగుల చవితికి పోటెత్తిన భక్తులు

మిర్యాలగూడ, నవంబర్ 05,( ప్రజాజ్యోతి ): నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా దేవాలయాలలో మహిళ భక్తులు పోటెత్తారు. పవిత్ర కార్తీక మాసం లో వచ్చే నాగుల చవితి కి హిందూ సాంప్రదాయంలో బహుళ విశిష్టత ఉంది. డివిజన్లోని ప్రముఖ దేవాలయాలలో వేకువజాము నుండి మహిళా భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని దేవాలయ ప్రాంగణంలో ఉన్న పుట్టల వద్ద పూజలు నిర్వహించారు. ముఖ్యంగా మిర్యాలగూడ తాళ్లగడ్డలోని అభయాంజనేయ స్వామి ఆలయం, వాడపల్లి లోని శ్రీ మీనాక్షి ఆగస్తేశ్వర స్వామి ఆలయాల వద్ద మహిళా భక్తుల తాకిడి విపరీతంగా ఉండటంతో బారికేడ్లు ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.



# పత్తి,వరి తేమతో సంబంధం లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలి మద్దతు ధర కల్పించాలి

నార్కట్ పల్లి నవంబర్ 5 ( ప్రజా జ్యోతి)

మండల కేంద్రంలో చింతపల్లి బయన్న అధ్యక్షతన ఆ పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వరి పత్తి తేమా లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర ప్రకటించాలి వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలలో దళారుల బెడద లేకుండా చూసి మద్దతు ధర ఇవ్వాలని వరి తేమ లేకుండా కొనుగోలు చేయాలని అన్నారు పత్తి రంగు మారిందని రైతులను మోసం చేస్తూ దళారులు ఊర్ల మీద ఎగబడి డిజిటల్ కాంటాలు పెట్టి తూకాలలో మోసం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరుగాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే స్థితికి వస్తుందని అందుకే పత్తిని రంగు మారిన అన్ని రకాల పత్తిని తీసుకుని మద్దతు ధర కల్పించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం మహాసభలకు ఏర్పాట్లు చేసుకోవాలని పిలుపునిచ్చారు గత కార్యక్రమాలని సమీక్షించుకొని భవిష్యత్ కార్యక్రమాలకు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందల ప్రమీల మాట్లాడుతూ మహిళలపై రోజురోజుకు దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని గత ప్రభుత్వంతో పోల్చుకుంటే ఈ ప్రభుత్వం వచ్చి నిండా సంవత్సరం కాకముందుకే మహిళపై అనేక దాడులు జరిగాయని దీని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలంమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ



మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మండల కమిటీ సభ్యులు కల్లూరి యాదగిరి, జాల యాదమ్మ, కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య, దండు రవి, నన్నేసాబ్, కల్లూరి కంఠం, యాదగిరి రెడ్డి, సోమనబోయిన సైదులు, మంద గోపాలు,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి: కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ

అనంతగిరి నవంబర్05 ( ప్రజా జ్యోతి)

ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని కోదాడ



ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎన్నిమరేటర్లకు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో సూర్యనారాయణ మాట్లాడుతూ సమగ్ర సర్వే శిక్షణ కార్యక్రమంలో భాగంగా సర్వేలో పాల్గొనే ఎన్నిమరేటర్లకు, సూపర్వైజర్లకు,వివిధ శాఖల సిబ్బందికి టిఓటిలచే ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఇప్పటికే గ్రామాల్లో కుటుంబాలకు గుర్తింపు సర్వే నిర్వహించినందున, కుటుంబం వివరాలను ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మేట్లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలన్నారు. కుటుంబ యజమాని తెలిపిన వివరాలను మాత్రమే సర్వేలో పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హిమబిందు, ఎంఈఓ శ్రీనివాసరావు, డిప్యూటీ తాహసిల్దార్ శ్రీధర్, జిల్లా ట్రైనర్ రమేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ మంగ తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి: బిజెపి

## తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న బిజెపి

ఆలేరు, నవంబర్ 05 (ప్రజాజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వద్ద కొనుగోలును వేగవంతం చేయాలని బిజెపి మండల, పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, నంద గంగేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆలేరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి కిషన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని,దేశానికి వెన్నెముక అయిన రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదని అన్నారు. పండించిన వరి ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడానికి రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.రైతుల నుండి పత్తి ని ప్రభుత్వం కొనకుండా మోసం చేస్తోందని, పంట రుణమాఫీ ని నామమాత్రంగా చేసి ప్రభుత్వం గొప్పలు చెప్పుందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సమస్యలను పరిష్కరించకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో రైతులను చైతన్యపరిచి ప్రజాక్షేత్రంలో



కాంగ్రెస్ ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి రైతు సమస్య పరిష్కరించేంతవరకు ఉద్యమిస్తామని అన్నారు. అనంతరం రెవెన్యూ అధికారికి రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బందెల సుభాష్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు జాంగిర్, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి కమిటీకారి కృష్ణ, అధికార ప్రతినిధి దశరథ, కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, సీనియర్ నాయకులు తోట మల్లయ్య, ఉపాధ్యక్షులు మాసపేట రాజు, కాంతి రవి ప్రధాన కార్యదర్శి కల్లేపు రాజు, నాయకులు మధు వెంకటేష్, సతీష్, శ్రీకాంత్, నాగరాజు శంకర్ పరశురాములు, శివ తదితరులు పాల్గొన్నారు.



## చుక్కేసి చక్కగా పడుకుండు సార్..

మోతె నవంబర్ 5( ప్రజా జ్యోతి ):
ఉపాధ్యాయుడు అంటే పదిమందికి మార్గదర్శం. కానీ వారు చెప్పే విద్యాబుద్ధులు విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేస్తాయి. కొన్ని చోట్ల ఉపాధ్యాయులు చేస్తున్నపని విద్యావ్యవస్థకు మాయనిమచ్చగా



కనిపిస్తుంది. విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఓఉపాధ్యాయుడు మద్యానికి బానిసై విద్యా వ్యవస్థకు చెడ్డ పేరు తెస్తున్న ఘటన సూర్యాపేట జిల్లా మోతె మండలం రాంపురం తండాలో చోటు చేసుకుంది. రామాపురం తండాలోఎస్జీటీ ఉపాధ్యాయుడిగా నవీలే ఉపేందర్ గత మూడేళ్ళుగా పనిచేస్తున్నాడు. ఉపాధ్యాయుడికి మద్యం లేనిదే పూట గడవదు. ప్రతిరోజు పాఠశాలలో మద్యం, ధూమపానం ఉండాల్సిందే. నిత్యం పుష్టిగా తాగి తరగతి గదిలోనే పడుకోవడం ఆనవాయితీగా మారింది విద్యార్థులకు దినదిన గండంలా మారిన ఉపేందర్ ను సస్పెండ్ చేయాలని గ్రామస్థులు, విద్యార్థులు ఉన్నతాధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికై నాఅధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## బునాదిగాని కాల్వపనులు వెంటనే చేపట్టాలి

**బునాదిగాని కాల్వకు నిధులు మంజూరు చేసి వెంటనే పనులు చేపట్టాలి**

**సి పి ఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు మునుగోడు మాజీఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి**

అడ్డగూడూర్ నవంబర్5 (ప్రజా జ్యోతి)
అడ్డగూడూరు మండలకేంద్రంలో సి పి ఐ నాయకులు చెడిపల్లి రవీందర్ అధ్యక్షతన జరిగిన మండలకౌన్సిల్ ముఖ్యకార్యాకర్తల సమావేశంలో ముఖ్య అథితులుగా సి పి ఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు మునుగోడు మాజీ ఎమ్మెల్యే పళ్ళ వెంక రెడ్డి మాట్లాడుతూ బునాదిగాని కాల్వకోసం నిధులు విడుదల జీఓ ఇచ్చారు నిధులు విడుదల చేసి పనులు వెంటనే చేపట్టాలని రైతు బరోస డబ్బులు రైతులఖాతాలో జమ చేయాలని రైతులకు ఏ షరతు లేకుండా 2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని




డిమాండ్ చేశారు పేద విద్యార్థుల చదువుల కోసం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు సంక్షేమ పథకాలు పేదలకు అందేవిధంగా చూడాలని ఇందిరమ్మ ఇళ్లు నిరుపేదలైన లబ్ధిదారులకు అందజేయాలని కోరారు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంకు సి పి ఐ మద్దతుగా నిలిచి ప్రభుత్వం ఏర్పాటు సహకరించిందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో సలహాలు సూచనలు ఇస్తూ కాంగ్రెస్ పార్టీని నిర్మాణాత్మకంగా విమర్శ చేయడం జరుగుతుందని అన్నారు ఈకార్యక్రమంలో సి పి ఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు,సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి,సి పి ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చేడే చంద్రయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్, సిపిఐ మండల కార్యదర్శి చేడే బిక్షం,వ్యవసాయ జిల్లా కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జిట్ట రాములు,వివిధ గ్రామాల గ్రామ శాఖ కార్యదర్శులు సోలిపురం నాగిరెడ్డి,రేఖల శ్రీనివాస్, కందుకూరి వెంకన్న ,బొనగ సుదర్శన్ రెడ్డి ,బెల్లి శ్రీకాంత్,గూడెల్లి యాదయ్య, సుక్క సోమయ్య, గొలుసుల శ్రీకాంత్, పోగుల కనకయ్య, యాట రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి.

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నడిగూడెం, నవంబర్ 5, ప్రజా జ్యోతి:
ఐకెపి కేంద్రాలు ప్రారంభమై 20 రోజులు అవుతున్న నేటికీ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారంనడిగూడెం మండల కేంద్రంలోని అమ-రవీరుల స్మారక భవన్ లో నిర్వహించిన జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఐకెపి కేంద్రాలు జిల్లా వ్యాప్తంగా ప్రారంభమై 20 రోజులు అవుతున్న ఐకెపి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని కాంటావేసివెంటనే లిఫ్ట్ చేయడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. కోసిన వరి ధాన్యాన్ని ఐకెపి కేంద్రాలకు తీసుకువచ్చి రోజులు కడుస్తున్న ప్రభుత్వంమిల్లులు కేటాయింపు చేయకపోవడంతో ధాన్యం కాంటాలు కావడం లేదన్నారు. ప్రభుత్వం తక్షణమే ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి మద్దతు ధరకుకొనుగోలు చేయాలని కోరారు. ఐకెపి కేంద్రాలలో బస్తాల కొరత లేకుండా చూడాలన్నారు. అకాల వర్షాల నుండి రైతులు పండించిన పంట ఐకెపి కేంద్రాలలో కొట్టుకుపోకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఎలాంటి షరతులు లేకుండా ఐకెపి కేంద్రాలకు వచ్చిన అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి



యాదగిరిరావు,మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టి పెల్లి సైదులు,కోట గోపి,డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వై. వీరాంజనేయులు,లతీఫ్ బాబు, షేక్ సైదా హుస్సేన్, షేక్ మస్తాన్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ఎస్ఆర్ కళాశాలలో జంపాల 50వ వర్ధంతి సభ

ఆలేరు, నవంబర్ 05(ప్రజాజ్యోతి):
జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ 50వ వర్ధంతి సందర్భంగా ఆలేరులోని ఎస్ఆర్ జూనియర్ కాలేజీలో పిడిఎస్ యూ నాయకులు రాచకొండ ఉ




దయ్ అధ్యక్షతన సభ నిర్వహించగా ఈ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా అధ్యక్ష,కార్యదర్శిలు గడ్డం నాగరాజు,బేజాడి కుమార్ లు మాట్లాడుతూ జార్జి రెడ్డి ఇచ్చిన పోరాట స్ఫూర్తితో ప్రజా పోరాటాల్లో ముందు కొచ్చిన జంపాల ప్రసాద్ రాష్ట్ర వ్యాప్తంగా పిడిఎస్ యూ ని పునర్మించాడని, మొదటి మహాసభను ఎమర్జెన్సీ కాలంలోనే ఘనంగా నిర్వహించి, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థులను విద్యార్థి సంఘంగా మార్చి రాష్ట్రం నలువైపులా పిడిఎస్ యూ ని విస్తరించేలా చేశాడని, 50 ఏళ్లుగా పిడిఎస్ యు తన ప్రస్థానాన్ని కొనసాగిస్తూ నిరంతరం విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం, సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా పోరాడుతుందనీ, ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వాలు విద్యార్థులను పట్టించుకోకుండా ఓట్ల కోసం రాజకీయాలు చేస్తుందని, విద్యార్థులకు ఓట్లు లేవనే తమ హామీల్లో విద్యారంగానికి ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదనీ, విద్యార్థులు చదువుతూనే తమ హక్కుల కోసం పోరాడాలని, విద్యార్థుల పాత్ర లేనిది ఏ పోరాటం లేదనీ, ఏ పోరాటమైనా విద్యార్థులతోనే విజయవంతమైందని అన్నారు. 3 సంవత్సరాలుగా స్కాలర్ షిప్స్ రాక కాలేజీలు మూసేసే స్థితికి విద్య వ్యవస్థ మారిందనీ, డిగ్రీ కాలేజీల యాజమాన్యాలు బకాయిలు విడుదల చేయాలని రోడ్ల మీదకి వచ్చిన దుస్థితిలోకి నెట్టివేయబడిందని, ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో జంపాల స్ఫూర్తితో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ.మాజీ జిల్లా నాయకులు ఇక్కిరి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ కమటం రమేష్, సాత్విక, శ్రావణి, రమ్య, కల్పన, దివ్య, నరేష్, కృష్ణ, అరుణ్, రాజు, కిరణ్, విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పక్షాన పోరాడేది ఐఎన్టిఈసి యూనియన్

### ఐ ఎన్ టి సి యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు కరెంటోత్ ప్రజ్ఞా నాయక్

సంస్థాన్ నారాయణపురం,
నవంబర్ 05, (ప్రజాజ్యోతి) : కార్మికుల పక్షాన నిరంతరం ఐఎన్టియుసి యూనియన్ దేశవ్యాప్తంగా పోరాడుతున్నదని ఐఎన్టీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు కరంటోత్ ప్రజ్ఞా నాయక్ అన్నారు. సంస్థ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో మంగళవారం ఐ ఎన్ టి సి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఐ ఎన్ టి సి లో పలువురుని మండల శాఖలో, కొన్ని గ్రామ శాఖల కమిటీలను నూతనంగా ఏర్పాటు చేస్తూ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజ్ఞానాయక్ మాట్లాడుతూ దేశంలో అత్యధిక సభ్యత్వం కలిగిన కార్మిక సంఘం ఐఎన్టియుసి నేనని తెలిపారు. నిరంతరం కార్మికుల పక్షాన పోరాడుతుంది అన్నారు. మునుగోడు నియోజకవర్గం లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఐ ఎన్ టి యు సి మరింత బలోపేతం చేస్తామన్నారు. అన్ని వర్గాల కార్మికులను యూనియన్ లో చేర్చుకుంటూ వారి కోసం పనిచేస్తామని వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నోముల మాధవరెడ్డి, ఐ ఎన్ టి సి జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ లింగస్వామి, మండల అధ్యక్షుడు దవుల గణేష్, పులమోని శంకర్లు పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతనంగా మండల ఉపాధ్యక్షుడిగా వంగూరు శ్రీను, కార్యదర్శిగా గోపరాజు మల్లేష్, కోశాధికారిగా చెరుకుపల్లి సత్తయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం ఉపాధ్యక్షునిగా సుక్క శ్రీను, కోశాధికారిగా స్వామి లను నియమించారు. పుట్టపాక గ్రామ శాఖ అధ్యక్షునిగా నడికుడి లింగయ్య, కొత్తగూడెం అధ్యక్షునిగా అయితగోని వెంకటేష్, చిమిర్యాల కు సుర్వి బిక్షపతి, సంస్థాన్ నారాయణపురం కు దుర్గం గాలయ్య, కంకణాలగూడెంకు సిరిపంగి దశరథ, గుడిమల్కాపురం కు ఎస్.కె సయ్యద్ పాషా లను నియమిస్తూ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిట్ట బిక్షం, స్వామి, లెనిన్, సుక్క నరసింహ, యాదయ్య, ఎల్లయ్య, రవి, శంకరయ్య, నవీన్, అర్జున్ ,బిక్షం, లింగస్వామి, యాదయ్య, కృష్ణయ్య, జలంధర్ తదితరులు పాల్గొన్నారు. పుట్టపాక ఐఎన్టీయూసీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మండల ఐఎన్టీయూసీ నాయకులను సన్మానం చేశారు.



## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన జ్యోతి బాపు రావు పూలే పాఠశాల క్రీడాకారులు

ఆలేరు, నవంబర్ 5 (ప్రజాజ్యోతి): 68వ పాఠశాలల ఉమ్మడి జిల్లా (యాదాద్రి భువనగిరి, నల్లగొండ, సూర్యాపేట) స్థాయి కబడ్డీ పోటీలకు మహాత్మా జ్యోతి బాపు రావు పూలే పాఠశాల క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల



ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సురేఖ, వ్యాయామ ఉపాధ్యాయులు గణతంత్ర భాస్కర్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను ఆమె అభినందించారు. ఇటీవల ఆలేరులో జరిగిన ఉమ్మడి జిల్లా పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వారు త్వరలో తుర్కపల్లి మండలం మాదాపూర్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో క్రీడాకారులు పాల్గొంటారని ఈ సందర్భంగా వారిని పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీలలో గెలుపొంది జిల్లాకు మంచి పేరు రావాలని ఆశీర్వదించారు.

## టి ఎమ్ ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులుగా ఓగ్గు దేవయ్య

పెన్ పహాడ్ నవంబర్ 5(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని నాగులపాడు గ్రామానికి చెందిన ఒగ్గు



దేవయ్య మాదిగను టీ ఎం ఆర్ పి ఎస్ పెన్ పహాడ్ మండల అధ్యక్షులుగా ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. తీర్మానం నియామక పత్రాన్ని సూర్యాపేట జిల్లా టిఎంఆర్పిఎస్ అధ్యక్షులు కత్తి ఉపేందర్ మాదిగ చేతుల మీదుగా అందజేశారు. ఒగ్గు దేవయ్య మాట్లాడుతూ మాదిగ జాతి కోసం మాదిగ హక్కుల కోసం నా ప్రాణం ఉన్నంతవరకు పోరాటం చేస్తానని ఆయన అన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన టి ఎం ఆర్ పి ఎస్ నాయకులకు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాషా పంగు సత్యం మాదిగ జిల్లా కార్యదర్శి మామిడి సైదులు మాదిగ ఒగ్గు వెంకన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## షారాజీపేటలో సిసిఐ కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్

ఆలేరు, నవంబర్ 5, (ప్రజాజ్యోతి): ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలో సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, డైరెక్టర్లు, మార్కెట్ అధికారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో వ్యవసాయ కార్మికులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి

### వ్యకాసం నేత ధనుంజయ నాయుడు

పెన్ పహాడ్ నవంబర్ 5 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో వ్యవసాయ కార్మికులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మంగళవారం ఆయన పెన్ పహాడ్ తహసిల్దారు కు వినతి పత్రం ఇచ్చిన అనంతరం మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కేవలం వ్యవసాయాన్ని నమ్ముకుని జీవించడానికి ఎలాంటి ఆధారాలు లేక కేవలం రెక్కలను మాత్రమే నమ్ముకుని దారిద్రరేఖకు దిగువన జీవిస్తున్న వ్యవసాయ కార్మికులకు ఇండ్లు లేక అనేక అవస్థలు పడుతున్నారని వారందరినీ గుర్తించి వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని,అలాగే కుటుంబ సభ్యులందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు అందించాలని 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు నెలకు 5000 రూపాయలు పెన్షన్ అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పొట్టకూటి కోసం గ్రామీణ ప్రాంతాలను వదిలి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లిన వ్యవసాయ కార్మికులను గుర్తించి వారందరి కూడా ఈ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, 60 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్స్ అందరికీ కూడా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సంవత్సరానికి 200 రోజులు పని



కల్పించి పెరుగుతున్న నిత్య జీవితావసర వస్తువుల ధరలుగమనంలో ఉంచుకొని రోజుకు 700 రూపాయల కూలీ అందించాలని ఆయన కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో అఖిల భారత యువజన సమాఖ్య సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, నరసయ్య జయంత్ నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు

# రైతులు కొనుగోలు కేంద్రాలను తెచ్చిన వడ్లను వెంటనే కొనుగోలు చెయ్యాలి: సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్

ఆలేరు, నవంబర్05(ప్రజా జ్యోతి): మంగళవారం సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు



వ్యవసాయ మార్కెట్ యార్డు ని సందర్శించి అక్కడికి వరిధాన్యాన్ని తెచ్చిన రైతులు పడుతున్న ఇబ్బందుల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ రైతులు పంట పండించి ధాన్యాన్ని మార్కెట్ యార్డ్ కు తీసుకొచ్చి పది రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వం కొనుగోలు చేయకుండా రైతులను మోసం చేస్తుందని, తక్షణమే ప్రభుత్వం స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే డబ్బులు చెల్లించాలని కోరాడు. రైతులు ఆరుగాలం శ్రమించి కష్టపడి పండించిన పంట కోసి ధాన్యాన్ని తీసుకు వచ్చిన తక్షణమే కొనుగోలు చేసి వారికి ఇవ్వాల్సిన డబ్బులను ప్రభుత్వం వెంటనే చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని,తరుగు లేకుండా చెయ్యాలని,గన్ని బ్యాగుల.కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలు అయినా అన్ని రకాల వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ చెల్లించాలని,రైతులకు రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని ,రెండు లక్షల రూపాయలు రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎ పార్టీ మండల కమిటీ సభ్యులు సత్య రాజయ్య, పిక్క గణేష్, మిట్ట శంకరయ్య, కారే రాజు, రామచర్ల సిద్ధులు, సోమయ్య, రైతులు బీర్య, రవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగూడూరులో (సద్గురు) ఈశా రిజువనేషన్ ట్రోఫీ 2024 క్రీడలు

అడ్డగూడూరు నవంబర్5 (ప్రజా జ్యోతి) అడ్డగూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో దక్షిణ భారతదేశంలో



జరుగుతున్న గ్రామీణ ఆటల సందర్భంగా ఈశా రెజువనేషన్ 2024 క్రీడలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల మహిళలు త్రో బాల్ ఇతర ఆటలు ఆడటం జరిగింది. ఈ సందర్భంగా ఈశా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుత కాలానికి మహిళలు,పురుషులు తమ సొంత పనులలో బిజీ జీవితాన్ని గడుపుతూ శారీరకంగా మానసికంగా ప్రశాంతత లేకుండా జీవిస్తున్నారని క్రీడలో పాల్గొనడం ద్వారా వారికి



ఐక్యమత్యం లీడర్షిప్ మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు. వీటి ద్వారా ప్రతి ఒక్కరికి గెలవాలని తాపత్రయం ఉంటుందని ఒకవేళ ఓటమి చెందిన నిరాశ చెందకుండా మరోసారి గెలవడం కోసం ప్రయత్నాలు కొనసాగించడానికి ఉపయోగకరంగా క్రీడలు ఉంటాయని అన్నారు. 14 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరూ ఈ ఉచిత అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకుని జట్టులోని ఆటగాళ్లందరూ ఒకే గ్రామపంచాయతీకి చెందిన వారై ఉండి ఒకే గ్రామపంచాయతీ నుండి అనేక జట్లు పాల్గొనవచ్చు సభ్యులందరికీ ఆధార్ కార్డు ఉండాలని తెలిపారు. దీనికి ఆన్లైన్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ **WWW.isha.co/gramotsavam-telugu** చేసుకోవచ్చని అన్నారు.

## పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

పెన్ పహాడ్ నవంబర్ 5(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో జిల్లా పశు గణభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువైద్య మరియు పశు సంవర్ధకశాఖ సహకారంతో పశుగర్భస్థ వ్యాధి చికిత్స శిబిరం,కుత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడల ప్రదర్శన,గాలి కుంటు నివారణ టీకా కార్యక్రమం



నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని సహాయ సంచాలకులు డా. బి. వెంకన్న- సూర్యాపేట, కార్యనిర్వహణ అధికారి (జిల్లా పశు గణభివృద్ధి సంస్థ - నల్గొండ ) డా. రాజశేఖర్ వారు ముఖ్య అతిధులుగా వచ్చి ఈ కార్యక్రమం ప్రారంభించారు. శిబిరంలో 45ఎదకు రాని, 26 ఎదకు వచ్చి గర్భం దాల్చని పశు వులని నిపుణులు అయినా పశు వైద్యులచే పరీక్షించి చికిత్స చేయడం జరిగింది. అలాగే 185 పశువులన్నిటికీ గాలి కుంటూ నివారణ టీకాలు వేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పెనపహాడ్ పశు వైద్య అధికారి డా. ఆనంతుల వెంకన్న, అనంతారం పశు వైద్యాదికారి డా. ఎర్రంశెట్టి కిరణ్ కుమార్, పొనుగోడు పశువైద్యాధికారి డా.శ్రీకాంత్, పెనపహాడ్ గోపాల మిత్ర సూపర్వైజర్ లింగయ్య , గోపాలమిత్రలు సైదులు, మహబూబ్ అలీ, నగేష్, వెంకన్న, మల్లిఖర్జున్ పాల్గొన్నారు

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## సర్వారం పిఎసిఎస్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మాన సమావేశం వాయిదా

**నాటకీయ పరిణామాల నేపథ్యంలో వాయిదా**

**అత్యవసర కార్యాలయ పనులు అంటూ వాయిదా వేసిన జిల్లా అధికారి**

**రాజకీయ ముసుగులో వాయిదా - చైర్మన్ వీరారెడ్డి శంభిరెడ్డి**

గరిడేపల్లి,నవంబర్ 05(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సర్వారం పిఎసిఎస్ చైర్మన్ వీరారెడ్డి శంబిరెడ్డి పై డైరెక్టర్లు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం నాటకీయ పరిణామాల మధ్య వాయిదా పడింది.మంగళవారం నిర్వహించాల్సిన అవిశ్వాస తీర్మాన సమావేశం అత్యవసర కార్యాలయ పనుల కారణంగా వాయిదా వేయడం జరిగిందని జిల్లా అధికారి పద్మ తెలిపారు. ఈ అవిశ్వాస తీర్మాన సమావేశాన్ని బుధవారానికి ఆమె వాయిదా ప్రకటించారు. 2020 ఫిబ్రవరిలో జరిగిన సహకార సంఘం ఎన్నికల్లో 13 మంది డైరెక్టర్లకు నలుగురు కాంగ్రెస్,తొమ్మిది మంది బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందగా తొమ్మిది మంది డైరెక్టర్ల మద్దతుతో పరెడ్డిగూడెం చెందిన వీరారెడ్డి శంబిరెడ్డి చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టారు.కాగా చైర్మన్ హెూదాలో వీరారెడ్డి శంబిరెడ్డి డైరెక్టర్లకు ఎవరికి చెప్పకుండా సొంత నిర్ణయాలు తీసుకోవటంతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించి జిల్లా అధికారులు సస్పెండ్ చేశారు. జిల్లా అధికారి పద్మ పీఏసీఎస్ చైర్మన్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం సమావేశానికి డేట్ ఫిక్స్ చేసి సందేశం పంపించారు.సమావేశానికి హాజరైన జిల్లా అధికారి అత్యవసర కార్యాలయం పనులు కారణమంటూ ఒకరోజు వాయిదా ప్రకటించి వెళ్లిపోయారు.చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక బలనిరూపణ అయ్యేంతవరకు మండలంలో ఉత్కంఠ నెలకొంది. పిఎసిఎస్ చైర్మన్ వీరారెడ్డి శంబిరెడ్డిని ప్రజా జ్యోతి వివరణ కోరగా రాజకీయ ముసుగులో ఈ అవిశ్వాస తీర్మానం పెట్టారని,ఎవరైనా వాయిదా పడితే ఒకరోజు ముందే నోటీసులు పంపి ఈరోజు జరగవలసిన అవిశ్వాస తీర్మానం రేపటికి వాయిదా పడిందని,ముందు రోజు తెలియజేస్తారు కానీ నవంబర్ 5 న 11 గంటలకు జరగవలసిన మీటింగ్ ని వాయిదా వేస్తున్నట్లు 12 గంటలకు నోటీసులు పంపటం ఎంతవరకు సమంజసమని అన్నారు.

## సిగ్గు లేని చిరుమర్తి లింగయ్య నోరు అదుపులో పెట్టుకో

**కోమటిరెడ్డి రెడ్డి సోదరుల పుణ్యాన రెండు సార్లు ఎమ్మెల్యే అయ్యావు**

**ఆ విషయం మరచిపోయి మా నాయకుల్ని కించ పరిచేలా వ్యాఖ్యలు చేస్తే జిల్లా లో తిరగలేవు**

**జిల్లా ఉపాధ్యక్షులు అన్నె బోయిన సుధాకర్**

శాలిగౌరారం నవంబర్ 5 (ప్రజా జ్యోతి): భువనగిరి పార్లమెంట్ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తున్న పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కు లేదని జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు.మంగళవారం శాలిగౌరారం మండల కేంద్రం లో అయన మాట్లాడుతూ చామల కిరణ్ రెడ్డి జాతీయ స్థాయి నాయకుల గా రాణిస్తున్నారని అలాంటి లీడర్ ని ఇష్టానుసారం మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. తీకోమటిరెడ్డి సోదరుల పుణ్యమాని రెండు సార్లు ఎమ్మెల్యే అయ్యి,2018 ఎన్నికల్లో ప్రజలు నిన్ను గెలిపిస్తే బీ ఆర్ ఎస్ పార్టీ డబ్బు సంచులకు అమ్ముడు పోయిన మీరు మాట్లాటడం చాలా హాస్యాస్పదం అని అన్నారు.మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ ప్రజలు చిత్తుగా ఓడించి ఇంటికి పంపిస్తే పిచ్చి లేసిన కుక్క లెక్కఅడ్డు అదుపు లేకుండా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతున్నాడని, ఇప్పటికైనా తన స్థాయి మరచి మసులుకోవాలని లేకుంటే నకిరేకల్ తో పాటు భువనగిరి పార్లమెంట్ పరిధిలో తిరగవ ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని అన్నారు.



## ఏరియా ఆసుపత్రి లో డయాలాసిస్, హైపటైటిస్ -బి మిషన్లు అందుబాటులో ఉంచాలి....!

మిర్యాలగూడ, నవంబర్ 05,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చికిత్స కొరకు వస్తున్న కిడ్నీ బాధితుల సమస్య పరిష్కారానికై డయాలసిస్, హెపటైటిస్ –బి మిషిన్ ను అందుబాటులో ఉంచాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్, కుల వ్యతిరేక పోరాట సమితి (కెవిపిఎస్) నాయకులు కోరారు . మంగళవారం ఆయా సంఘాల ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస సమరథ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు పరశురాములు, కుర్ర సైదా నాయక్ లు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ పరిసర ప్రాంత ప్రజలు దామరచర్ల ప్రాంతంలో ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్,సిమెంట్, రసాయన, రైస్ మిల్లులు మొదలగు పరిశ్రమల వల్ల వచ్చే కాలుష్యం ద్వారా నీరు, గాలి కలుషితమై రోజురోజుకు కిడ్నీ బాధితులు పెరిగిపోతున్నారన్నారు . కిడ్నీ సమస్యతో మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కు చికిత్స కోసం వస్తున్న బాధితులకు డయాలసిస్, హెపటైటిస్– బి మిషన్ లేకపోవడం వల్ల సరైన వైద్య సౌకర్యం కల్పించకుండా నల్గొండ, నాగార్జునసాగర్ ప్రభుత్వ ఆసుపత్రికి కిడ్నీ బాధితులను తరలించడం వల్ల వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాళ్లన్నారు. కొంతమంది బాధితులు ఏరియా హాస్పిటల్ లో సౌకర్యాలు లేకపోవడం వల్ల ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకొని వైద్యం చేయించుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారితే వైద్యరంగం బలోపేతమైతదని భావించిన పేద ప్రజలకు వైద్యం అందని ద్రాక్షలా మారిందన్నారు.ఈ విషయంపై ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని డయాలసిస్, హెపటైటిస్– బి మిషన్ ను మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ లో అందుబాటులో ఉండేటట్టు




చర్యలు తీసుకోవాలన్నారు.లేనిపక్షంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్నాయక్ డివైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి వదూద్, పట్టణ కార్యదర్శి న్యూమాన్, నాయకులు వినయ్, వెంకటేష్, రవి, అఫ్రోజ్ పాల్గొన్నారు.

# ఐకెపి సెంటర్లను వెంటనే ప్రారంభించాలి

## సన్నరకం ధాన్యానికి బోనస్ 500 రూపాయలు ఇవ్వాలి

పెన్ పహాడ్ నవంబర్ 5 (ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఐకెపి సెంటర్లను ప్రారంభించి ధాన్యం



కొనుగోలు వెంటనే చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వేంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం లింగాల గ్రామం లో 8వ, సిపిఎం మండల మహా సభల కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈసంధర్భంగా నెమ్మాది మాట్లాడుతూ ఇప్పటికే రైతులు పండించిన పంట చేతికి వచ్చినకానీ సరైన మార్కెట్ సౌఖర్యం లేకపోవడం వల్ల పొలాల మధ్యనే ధాన్యం ఆరబోసి ఎదురు చూస్తున్నారనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సీజన్ లో అకాల వర్షాలు రావడంతో వరిపంట దిగుబడి తగ్గిందని పెట్టిన పెట్టుబడి కూడా దక్కని పరిస్థితి వుందన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి ప్రజలకు సౌఖ దుఃఖానాల ద్వారా సన్నబియ్యం ఇస్తామని చెప్పడంతో పాటు సన్న వడ్లు పండించిన వారికి క్వింటాకు ఐదు వందల రూపాయల బోనస్ ఇస్తానని హామీ ఇవ్వడంతో రైతాంగం సన్న వడ్లు ఎక్కువగా పండించారని అందుకొరకు బోనస్ ఐదు వందల రూపాయలు వెంటనే ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఋణ మాఫీ చేస్తామని వాగ్దానం చేశారని కానీ 18 వేలకోట్లు మాత్రమే విడుదలచేసి చేతులు దులుపుకున్నారని నెమ్మాది విమర్శించారు. రైతుభరోసా కింద ఎకరాకు ఐదువేలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం మాట తప్పకుండా అమలు చేయాలని కోరారు.ఈనెల 9వ తేదిన లింగాల గ్రామం లో జరుగు సిపిఎం మండల 8వ మహా సభల జయప్రదం చేయటానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కరపత్రాల విడుదల కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రనపంగ కృష్ణా, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దనియాకుల శ్రీకాంత్, వేరబోయిన రవి, సీనియర్ నాయకులు గుంజ వెంకటేశ్వర్లు, సిపిఎం శాఖ కార్యదర్శి బుచ్చి రాములు, భిక్షం, శేఖర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## సర్పంచుల పెండింగ్ బిల్లులపై హరీష్ రావు మాట్లాడడం సిగ్గుచేటు: శ్రీకాంత్ పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్

ఆలేరు, నవంబర్ 05 (ప్రజా జ్యోతి): ఆలేరు పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్ విలేకరులతో మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో సర్పంచ్ లు చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో ఆత్మహత్య చేసుకునే స్థాయికి సర్పంచుల పరిస్థితి తీసుకొచ్చిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీ దే అని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన హరీష్ రావు సర్పంచుల బిల్లులను చెల్లించకుండా ఇప్పుడు సర్పంచుల సమస్యలపై మాట్లాడే కనీస అర్హత హరీష్ రావు కి లేదని,బిఆర్ఎస్ పాలనలో స్థానిక సంస్థలకు నిధులు ఇవ్వకుండా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన చరిత్ర మీది కాదా అని ప్రశ్నించాడు. సర్పంచులతో బలవంతంగా ట్రాక్టర్లు, కోనిపించి, వాటి బిల్లులను గ్రామపంచాయితిలపై మోపిన చరిత్ర మీదేనని, అందిన కాడికి అప్పులు



చేసి, ప్రభుత్వంపై, ప్రజలపై వేలకోట్ల అప్పులు మోపి,ఇప్పుడు మీరు చేసిన అప్పులకు, రేవంత్ సర్కార్ కోట్ల రూపాయల వడ్డీ కడుతున్న మాట నిజం కాదా అని,బిఆరెస్ పార్టీ తమ ఉనికి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లడమే ధ్యేయంగా పెట్టుకున్న బారాస నాయకులు పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారో ఆలోచించుకోవాలని, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై ప్రజల్లో పెరుగుతున్న ,ఆదరణ చూసి ఓర్వలేక బారాస నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని, ప్రజల రైతుల, సబ్బండ వర్గాల మద్దతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నదని, ప్రజల ఆశీర్వాదంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతుందని ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడాడు.

# 2036 ఒలింపిక్స్ భారత్‌లో..?

## అధికారికంగా బిడ్ చేసిన ప్రభుత్వం

ప్రపంచంలో అత్యున్నత క్రీడావేదిక ”ఒలింపిక్స్”ని భారత్ నిర్వహించే అవకాశం కనిపిస్తోంది. భారత ఒలింపిక్స్ అసోసియేషన్(ఐఓఏ) 2036లో భారతదేశంలో ఒలింపిక్స్ క్రీడలు నిర్వహించేందుకు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐఓసీ)కి అధికారికంగా ఒక లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ని పంపింది. ఒలింపిక్స్‌ని నిర్వహించేందుకు ఆసక్తి వ్యక్తం చేసింది. 2036లో పారాలింపిక్స్ క్రీడలు జరుగుతాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. 2036లో భారత్ ఒలింపిక్స్, పారాలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వాలనే ప్రధాని నరేంద్రమోడీ కలలకు ఇది అద్దంపడుతోంది. ఒక వేళ ఈ అవకాశం లభిస్తే భారత్‌లో యువత సాధికారత, ఆర్థిక వృద్ధి, సామాజిక పురోగతి పెంపొందించే విషయంలో ప్రయోజనాలను తీసుకురాగలదు. పలు సందర్భాల్లో ఈ క్రీడల నిర్వహణ గురించి ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పారిస్ ఒలింపిక్స్ అథ్లెట్లతో జరిగిన సంభాషణల్లో 2036 ఒలింపిక్స్ నిర్వహణ గురించి మాట్లాడారు. “భారతదేశం 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి సిద్ధమవుతోంది. ఈ విషయంలో, గత ఒలింపిక్స్‌లో ఆడిన అథ్లెట్ల నుండి ఇన్‌పుట్ చాలా ముఖ్యం. మీరందరూ చాలా విషయాలను గమనించి, అనుభవించి ఉంటారు. మేము దీనిని డాక్యుమెంట్ చేసి ప్రభుత్వంతో పంచుకోవాలనుకుంటున్నాము.” ప్రధాని అన్నారు.గతేడాది ముంబైలో జరిగిన 141వ %×ూజ% సెషన్‌లో, 140 కోట్ల మంది భారతీయులు క్రీడలను నిర్వహించడానికి కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. 2036 ఒలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని మోడీ అన్నారు. ఇది 140 కోట్ల మంది భారతీయుల చిరకాల స్వప్నంగా ఆయన అభివర్ణించారు. ఇంటర్నేషనల్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ థామస్ బాచ్ కూడా భారత్ ఆసక్తిని సమర్థించారు.2036 ఒలింపిక్ క్రీడల్ని నిర్వహించడానికి భారత్‌తో పాటు మరో 10 దేశాలు ఆసక్తి చూపిస్తున్నాయి. మెక్సికో (మెక్సికో సిటీ, గ్వాడలజారా–మాంటెర్రే–టిజువానా), ఇండోనేషియా (నుసంతారా), టర్కీ (ఇస్తాంబుల్), ఇండియా (అహ్మదాబాద్), పోలాండ్ (వార్సా, క్రాకో), ఈజిప్ట్ ( కొత్త అడ్మినిస్ట్రేటివ్ క్యాపిటల్), మరియు దక్షిణ కొరియా (సియోల్–ఇంచియాన్) పోటీలో ఉన్నాయి.



## రాహుల్‌కు తుది జట్టులో చోటు దక్కేనా?

న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ కోల్పోయిన విషయం తెలిసిందే. సొంతగడ్డపై సిరీస్ కోల్పోవడమే కాకుండా.. వైట్ వాష్ ఇవ్వడంతో భారత జట్టుపై విమర్శల వర్షం కురుస్తోంది. కివీస్ టెస్ట్ సిరీస్ ఘోర వైఫల్యం నేపథ్యంలో టీమిండియా మేనేజ్‌మెంట్ దిద్దుబాటు చర్యలకు దిగింది. ఈ క్రమంలో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ముందు టీమ్ మేనేజ్‌మెంట్ కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాటర్లు కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్‌లను వారం ముందుగానే కంగారో గడ్డపైకి పంపనుంది. న్యూజిలాండ్ సిరీస్‌లోని మొదటి టెస్టులో ఆడిన కేఎల్ రాహుల్ పూర్తిగా నిరాశపరిచాడు. మొదటి ఇన్నింగ్స్‌లో డకౌట్ కాగా.. రెండో ఇన్నింగ్స్‌లో 12 రన్స్ చేశాడు. గిల్ అందుబాటులోకి రావడం, పేలవ ఫామ్



కారణంగా.. మిగితా రెండు మ్యాచ్‌లకు బెంచ్‌కే పరిమితం అయ్యాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024కి ఎంపికైన రాహుల్.. ప్రాక్టీస్ కోసం ముందుగానే ఆస్ట్రేలియా గడ్డపై అడగుపెట్టనున్నాడు. నవంబర్ 7 నుంచి ఆస్ట్రేలియా-ఎతో జరగనున్న రెండో టెస్టులో రాహుల్ ఆడే అవకాశాలు ఉన్నాయి. ఆస్ట్రేలియాలో 5 టెస్టులు ఆడిన రాహుల్.. 187 పరుగులు మాత్రమే చేశాడు. ప్రస్తుతం తీవ్ర పోటీ ఉన్న నేపథ్యంలో రాహుల్‌కు తుది జట్టులో చోటు దక్కుతుందో లేదో చూడాలి. యువ వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ తొలిసారి ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్నాడు. విదేశీ గడ్డపై ఆడిన అనుభవం జురెల్‌కు లేకపోవడంతో అక్కడి పరిస్థితులకు అలవాటు పడేందుకు ముందుగానే ఆస్ట్రేలియాకు పంపిస్తోంది. జురెల్ కూడా ఆస్ట్రేలియా-ఎతో జరగనున్న రెండో టెస్టులో ఆడనున్నాడని తెలుస్తోంది. నవంబర్ 22 నుంచి పెర్త్ వేదికగా భారత్, ఆస్ట్రేలియా తొలి టెస్టు ఆరంభం కానుంది. ఈ సిరీస్ టీమిండియాకు ఎంతో కీలకం అన్న విషయం తెలిసిందే.

## కోహ్లీ, రోహిత్ భవితవ్యం మరికొన్ని రోజుల్లో తేలిపోనుంది: గవాస్కర్

టీమిండియా సీనియర్స్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల భవితవ్యం మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానున్న ఆస్ట్రేలియా సిరీస్‌తో తేలిపోనుందని క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ చెప్పారు. ఈ ఇద్దరు బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో



రాణిస్తే మరికొంతకాలం ఆడే అవకాశం ఉంటుందన్నారు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్‌ను గెలవడంపైనే దృష్టి సారించాలని, ఆ తర్వాతే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ గురించి ఆలోచించాలని సన్నీ సూచించారు. మొన్నటివరకు అత్యంత బలంగా ఉందనిపించిన భారత జట్టుకు ఇప్పుడు కఠిన సవాల్ ఎదురుకానుందని గవాస్కర్ అన్నారు.సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ%ూ% 'ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్‌ను గెలవడంపైనే దృష్టి సారించాలని నేను ఇప్పటికే చెప్పా. ఎలా గెలవన్నది పక్కన పెడితే.. సిరీస్ మాత్రం కచ్చితంగా నెగ్గాలి. ఆ తర్వాతే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ గురించి ఆలోచించాలి. మొన్నటివరకు బలంగా ఉందనిపించిన భారత జట్టుకు ఇప్పుడు బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో కఠిన సవాల్ ఎదురుకానుంది.

గత కొన్నేళ్లుగా అద్భుతంగా ఆడిన సీనియర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇటీవల తమ స్థాయి తగ్గ ప్రదర్శన చేయలేదు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియాను ఓడించిన టీమిండియా.. స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో ఓడుతుందని ఎవరూ ఊహించలేదు. సీనియర్లు రోహిత్, కోహ్లీ కూడా భారీగా పరుగులు చేయలేదు. అందుకే ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ వీరి భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ఆస్ట్రేలియాలో పేస్‌కు ఎదురొడ్డి నిలవాలంటే మాటలు కాదు. రోహిత్, కోహ్లీలు తమా సత్తాను నిరూపించుకొని కొనసాగుతారా? లేదా? చూడాలి' అని అన్నాడు.

# ఎర్రజెండాతో దోపిడి రహిత సమాజాన్ని నిర్మిద్దాం..

### ఘనంగా సిపిఎం మండల 8వ మహాసభలు

### - సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 05 (ప్రజాజ్యోతి)

ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, దేశంలో వైపు బిజెపి అడుగులు వేస్తుందని మోడీ పాలనలో మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరుగుతున్నాయని మహిళలకు భద్రత కరువైందన్నారు.






కొనసాగుతున్న పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా ఎర్రజెండా నాయకత్వంలో పోరాడి దోపిడీ రహిత సమాజాన్ని ఏర్పాటు చేసుకుందామని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్ పిలుపునిచ్చినారు. బుధవారం రోజున భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని ధోతిగూడెం గ్రామంలో సిపిఎం మండల 8వ మహాసభలు పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి అధ్యక్షతన జరుగగా ముఖ్యఅతిథిగా జహంగీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామ గ్రామాన సిపిఎం నాయకత్వంలో ప్రజలను సమీకరించి పోరాడాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసి ప్రజల యొక్క హక్కులను కాలరాయాలని చూస్తున్నారని ప్రజలందరినీ అశాస్త్రీయమైన సనాతన పద్ధతుల వైపు నడిపిస్తున్నారని ఈవిదానాలకు వ్యతిరేకంగా ప్రజలలో శాస్త్రీయ మైన ఆలోచనలు పెంచాలని అన్నారు. జెమిలి ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను కాల రాయాలని చూస్తున్నదని ఈ విధానాన్ని సిపిఎం పూర్తిగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం

ప్రజలకు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని 10 సంవత్సరాల బిజెపి పాలనల్లో నిరుద్యోగం పెరిగిందని, డీజిల్ పెట్రోలు, నిత్యవసర వస్తువులు ధరలు పెరిగియాని ఈ విధానాలకు వ్యతిరేకంగా మహిళల రక్షణ కోసం, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం, పెరిగిన ధరలను అరికట్టాలని ప్రజలందరూ సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరాటాలలో పాల్గొనాలని జహంగీర్ పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, వాగ్దానాలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ అందరికీ చేయాలని , రైతు భరోసా వెంటనే రెండు పంటలకు సంబంధించినది అందించాలని, ఇండ్లులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరినారు. మండలంలో పరిశ్రమల కాలుష్యం, క్రషర్ మిల్లుల కాలుష్యం, మూసీ కాలుష్యంతో ఈ ప్రాంత ప్రజలందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రానున్న కాలంలో ఈ కాలుష్యానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటాల కొనసాగిస్తామని తెలియజేశారు.

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ జిల్లా మూడో మహాసభల సన్నాక సమావేశం ఈనెల తొమ్మిదవ తేదీన చౌటుప్పల పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలియజేసినారు. మహిళలు నేటికీ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రానున్న కాలంలో మహిళా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి సిపిఎం సీనియర్ నాయకులు గుర్రం రామచంద్రారెడ్డి మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు కోట రామచంద్రారెడ్డి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, మండల నాయకులు ముద్దం సత్తయ్య, నెలికంటి జంగయ్య, పత్తి బిక్షపతి, సిలువేరు లాలయ్య,కోట రమేష్, కలుకూరి బిక్షపతి, బొడ్డు కిషన్, గంగాదేవి సాయినాథ్, నోముల కృష్ణారెడ్డి, పగిళ్ల రేణుక, ప్రసాదం రామేశ్వరి, గుర్రం కలమ్మ, అమృత, పుష్పలత, వారాల మల్లారెడ్డి, వాకిటి పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మైదానంలో పిడుగుపాటు.. ఆటగాడు మృతి

ఫుట్‌బాల్ మ్యాచ్ జరుగుతుండగా మైదానంలో ఒక్కసారిగా పిడుగు పడింది. దీంతో ఓ ఆటగాడు చనిపోయాడు. అలాగే రిఫరీ సహా పలువురు ఆటగాళ్లు తీవ్రంగా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన ఆటగాళ్లను, రిఫరీని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆదివారం నాడు జరిగిన ఈ ఘటనతో క్రీడా ప్రపంచంలో విషాద ఘటనగా పేర్కోవచ్చు. ఫుట్‌బాల్ మ్యాచ్ జరుగుతుండగా.. మైదానంలో ఒక్కసారిగా పిడుగు పడింది. పిడుగు పాటు కారణంగా ఒక ఆటగాడు మరణించాడు. అంతేకాకుండా, రిఫరీ సహా పలువురు ఆటగాళ్లు తీవ్రంగా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన ఆటగాళ్లను, రిఫరీని వెంటనే ఆస్పత్రికి తరలించి



చికిత్స అందిస్తున్నారు. ఈ విషాద ఘటన పెరూలో జరిగింది. నవంబర్ 3న, పెరూలోని చిల్కాలో రెండు దేశీయ క్లబ్‌లు జువెంటుడ్ బెల్లావిస్టా, ఫామిలియా చొక్కా మధ్య మ్యాచ్ జరుగుతోంది. ఈ సమయంలో ఈ ప్రమాదం జరిగింది. మ్యాచ్ ప్రథమార్థం జరుగుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ సమయంలో జువెంటుడ్ బెల్లావిస్టా మ్యాచ్‌లో 2-0 ఆధిక్యంలో ఉంది. ఈ సమయంలో వాతావరణం మరింత దిగజారడంతో.. రెఫరీ విజిల్ వేసి గేమ్‌ను నిలిపివేశాడు. అలాగే ఆటగాళ్లను మైదానం వీడాల్సిందిగా కోరారు. ఈ సమయంలో ఆటగాళు వెళ్లిపోతుండగా ఒక్కసారిగా పిడుగు పడింది. ఈ మెరుపు 39 ఏళ్ల ఆటగాడు జోస్ హ్యూగో డి లా క్రూజ్ మెసాపై పడింది. దాంతో అతడు చనిపోయాడు. మెరుపు కారణంగా, రిఫరీతో సహా 5 మంది ఆటగాళ్లు కలిసి మైదానంలో పడిపోయారు. ఈ ప్రమాదంలో 40 ఏళ్ల గోల్ కీపర్ జువాన్ చోకా తీవ్రంగా కాలిపోయాడు. అతని శరీరంపై కాలిన గాయాలున్నాయి. మెరుపు దాడి తర్వాత, మైదానంలో పడిపోయిన ఆటగాళ్లలో ఒకరిద్దరు లేచేందుకు ప్రయత్నించారు. గాయపడిన ఆటగాళ్లంతా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

పిడుగుపాటుకు ఫుట్‌బాల్ క్రీడాకారుడు మృతి చెందడం ఇదే తొలిసారి కాదు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇండోనేషియాలోని పశ్చిమ జావాలోని సిలివాంగి స్టేడియంలో స్నేహపూర్వక ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. అప్పుడు 35 ఏళ్ల సెప్టైన్ రహరాజా అకస్మాత్తుగా పిడుగుపాటు కారణంగా మరణించాడు. దీంతో రహరాజుకు గాయాలయ్యాయి. ఆసుపత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు.